శ్రీ ఎ బలరామిరెడ్డి: ప్రభుత్వం కలెక్టర్లకు వివరంగా వ్రాశారు ఏమైనా వీలైనంతవరకు బీదలకు వారికి ఉండే భూమి, ఆ భూమిలో త్రవ్వబోయే టటువంటి బావులయొక్క విలువ అవన్నీతీసుకొని ఒక్కరైనా, లేకపోతే ఇద్దరు, ముగ్గురు రైతులు joint application ఉంటే వాళ్లకు ఇవ్వమని ఈప్రకారంగా ప్రభుత్వంయొక్క ఉద్దేశం ఎంతమట్టుకు వీలైతే అంతమట్టుకు క్రిందితరగతి వాళ్ళకు ఈ బావులు చెందాలనే ఉద్దేశం కలెక్టరుగారు అక్కడ స్థానికంగా ఉంటారు ఆయన ఈ ప్రభుత్వం చెప్పినటువంటి, issue చేసినటువంటి G O లు దృష్టిలో పెట్టుకొని సానుభూతితో పరిశీలిస్తారని ఆశిస్తున్నాను

ఒక గౌ॥ సభ్యుడు: అధ్యక్షా తక్కువవిలువ గలిగినటువంటి భూములకు ఈ పద్ధతి ప్రకారం 2, 3 ఎకరాలు ఉండేవాళ్లకు loan లేకుండా పోతున్నది కాబట్టి ఏదైనా ఖరీదుక్రింద ఇండ్లుగాని లేక ఇతర స్థిరాస్థి ఏదైనాఉంటే దానిని ఆడుమానం పెట్టుకొని బదులుగా అప్పులివ్వడానికి వీలవుతుందేమో సెలవిస్తారా?

***Mr. Speaker*: Some kind of security ....**

శ్రీ ఎ బలరామిరెడ్డి: అది మంచి suggestion అండి దానిగురించి ఆలోచన చేస్తామండి

శ్రీ కె రామయ్యచౌదరి (నందిపాడు) అట్లాం సెక్యూరిటీ పుచ్చుకొని ఇచ్చేదానికంటెకూడ బావి త్రవ్వించిన తరువాత భూమియొక్క విలువలను దృష్టిలో పెట్టుకొని ఏమైనా భూమికి విలువ చేస్తారా అని అంటున్నాను

శ్రీ ఎ బలరామిరెడ్డి, అది ఉన్నదండి అది ముందే నేను చెప్పాను.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య ఇప్పుడు నేను అడిగేది ఒకటండి ఆ రోజు వారుఉన్నామని చెబుతున్నారు రెవిన్యూ బోర్డు మెంబరు అనంతరామన్ గారు ఇవి మేము అమలుజరపటానికి వీలులేదు అని ఆంటే ఆ తరువాత next subject కి pass on చేశాము తరువాత ఏమైనా instructions ఇచ్చారా? G O ఇచ్చారు బాగానే ఉన్నది తరువాత అది తప్పకుండా implement చేయాలని ఏదైనా G O గాని డైరెక్టర్ గాని ఇచ్చారా అని అడుగుతున్నాను

Mr. Speaker That is what he says He says G Os have been issued subsequently

Sri Vavilala Gopalakrishnaiah I know they have issued a G. O but it has to be guided by the Revenue Board instructions

Mr. Speaker I do not think Revenue Board can do that When a G O is issued, it is the duty of the Revenue Board or the other authorities to act on it They can't go against the G O

Sri Vavilala Gopalakrishnaiah I will show if you allow me

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య తమరు ఆరోజు లేరు మినిష్టర్లు ఉన్నారు, మెంబర్లు ఉన్నారు ఆరోజు ఎంతో చర్చ జరిగింది వాళ్లు అమలుజరపము అన్నారు Then we went to the next queston ఈవాళటికి implement చేయలేదు Board of Revenue Government పరంగా కూడ withhold చేసినది అందువల్ల గవర్నమెంటు దాని తరువాత ఏమిచేస్తుందని అడుగుతున్నాను

(interruption)

వారికి చెప్పనక్కరలేదు వారు ఉన్నారు ఆరోజు అసలుపాలసీ క్వశ్చన్ అండి. విత్‌హోల్డ్ చేశారు ఆరోజు సంజీవరెడ్డిగారు కూడ అన్నారు ఇది మళ్ళీ

మీరు ఎందుకు విత్‌హోల్డ్ చేస్తున్నామన్నారు నిన్ననేమో మన చీఫ్ మినిస్టర్ గారు చెబుతూ అవన్నీ ఆరోజు చర్చకు వచ్చినవి దానిని చూస్తున్నామని చెప్పేసి చెప్పారు తరువాత దానిని withhold చేశారు గవర్నమెంటు పాలసీ అమలు జరగకుండా పోతున్నదే అనేది మా ఆదుర్ద వాళ్లు ఇవ్వలేదు అంటే మేము బాధ పడేవాళ్లము కాదు వాళ్లు జి జి ఇచ్చినా నడుమగాడున్న ఎగ్జిక్యూటివ్ సెక్షన్ withhold చేస్తున్నది కనుక దానితరువాత ఏమి ఇన్‌స్ట్రక్షన్స్ ఇచ్చారు, ఏవైనా ఇప్పుడు ఇస్తారా అని అడుగుతున్నాను

శ్రీ జి బాపనయ్య జి ఓ అమలు జరుగుతున్నదో లేదో మంత్రిగారు సెలవిస్తారా? ఈ జి ఒ ప్రస్తుతం అమలు జరుగుతున్నదా? అమలు జరుగుతున్నట్లైతే దాని కంక్లూజన్ ఏమి?

శ్రీ ఎ బలరామిరెడ్డి జి ఓ లు అమలు జరిగేదానికి ఇస్యూ చేస్తారండి

OPENING OF NEW ROADS BY PRIVATE BUS OWNERS

963—

*98-A (1053) Q —*Sri P Rajagopala Naidu* Will the hon Minister for Labour and Transport be pleased to state

(a) whether there is any proposal with the Government by which the private operators could be permitted to open up new roads and then run transport services, and

(b) whether the proposal will be implemented?

The Minister for Labour and Transport (Sri B V Gurumoorthy) (a) Yes, Sir.

(b) The matter is under the consideration of Government.

శ్రీ సి బాలిరెడ్డి ఈ రోడ్లు తీసుకొనే దానికి ఒక అనువైనటువంటి బేసిస్‌లో బస్‌లు నడుపుకొనేదానికి అనుమతిస్తారన్నదానికి సంతోషిస్తున్నాను అయితే ఇప్పుడు వేస్తున్నటువంటి రోడ్లపైన బస్ నడుపుకోడానికి అనుమతిస్తారా?

శ్రీ బి వి గురుమూర్తి అసలు ఎలస్తారని ఉద్దేశం నేను ఇవ్వలేదండి నివ పంచవర్ష ప్రణాళికలో కలుపుకుంటే మొత్తం ఇంప్రూవ్ మెంట్ స్పెక్ ఓవర్ వర్క్స్‌ను పూర్తిచేయడానికి ఉద్దేశింపబడింది ప్రత్యేక స్కీమ్స్ తీసుకొనలేదు కాబట్టి అటువంటివి ఏవైనాగాని ప్రైవేట్ ఆపరేటర్స్ కాని ప్రయివేటు వ్యక్తులు గాని వాళ్లకు రోడ్లు కేటాయించడం జరుగుతుంది ప్రస్తుతానికి ఆ ప్రపోజల్ లేదు ఇప్పుడు ఆలోచిస్తే ఏమైనా ఇవ్వడానికి అవకాశం ఉంటుందా అని ప్లానింగ్ మినిస్టర్‌గారు అంటే ఇవ్వడంవల్ల లా డిపార్ట్‌మెంట్, హోమ్ డిపార్ట్‌మెంట్, పి డబ్ల్యు డి పరిశీలించి లా డిపార్ట్‌మెంట్‌ది ఫీజిబుల్ ప్రపోజల్ కాదు అని వాళ్ళు చెప్పినారు అప్పుడు హోమ్ డిపార్ట్‌మెంట్ ఇది డ్రాప్ చేయాలి అని అనుసునేటటువంటి పరిస్థితులలో మళ్ళీ ప్లానింగ్ మినిస్టర్ గారు సజెస్టుచేశారు అది డ్రాపు చేసేబదులు ఏదైనా స్యూటబుల్ మోడిఫికేషన్ ఏదైనా ఉంటే వాటినిచేసి ఎదైనా కొత్త పథకాన్ని అమలుజరపడానికి వీలుంటే పరిశీలించమని కోరినారు ప్రభుత్వ పరిశీలనలో ఇప్పుడు ఆ సజెషన్ ఉన్నదని మనవిచేస్తున్నాను

Mr Speaker In the U S A, I learn that some such scheme is in force Please try to get information

Sri B V Gurumoorthy As I said, it is under examination of the Government It is not a commitment on the part of the Government as envisaged by the questioner

శ్రీ సి బాలిరెడ్డి కొన్ని జిల్లాలలో సాధారణంగా రోడ్లువేసే ఉన్నారు కాని బస్సులు నడిపేదానికి మాత్రం permission ఇవ్వడంలేదు అటువంటి వాటికి permission ఇస్తారా?

మిస్టర్ స్పీకర్ Please put a separate question అదిలేదు Bus operators roads వీసుకొని సతాయించుకొంటున్నారు

శ్రీ బి వి గురుమూర్తి లేదండి ఇదివరకు అటువంటిదేమీ లేదు

శ్రీ పి రాజగోపాలనాయుడు కొంతకాలం వరకు నడుపుకొనే దానికి అనుమతిని ఇస్తామని అన్నారు కొంతకాలము అంటే ఎంతకాలము? ఏ basis మీద అది చేస్తున్నారు?

శ్రీ బి వి గురుమూర్తి అది ఒక సలహా వచ్చిందని చెప్పాను గాని ఇంతకాలము అనేటటువంటి నిర్ణయం ప్రభుత్వము తీసుకోలేదు

శ్రీ ఎన్ వేమయ్య (బుచ్చిరెడ్డిపాలెం): ఈ bus routes లో రోడ్లు ఏమో, కొన్ని private గా ఉన్నాయి కొన్ని Government Sector లో ఉన్నాయి ఎక్కడైనా 1, 2 మైళ్లు గనుక overlapping గా ఉంటే, ఈ Government route buses, private buses కలిసేచోట్ల ఉన్నట్లయితే, అటువంటి వాటన్నిటికికూడా ఈ routes open చేయకుండా, ఎమి decision తీసుకోకుండా, చాలాకాలంనుంచి అవి అట్లాగే నిలబడిపోయి ఉన్నాయి మరి గవర్నమెంటు దాన్నిగురించి ఏమి చేయదలచుకున్నారు

శ్రీ బి వి గురుమూర్తి: Overlapping sectors లో ఒ minimum, 4 5 మైళ్లుగరకు permit చేసేటటువంటి పద్ధతిఉన్నది అంతకుమించితే మాత్రం nationalised transport దెబ్బతింటుంది గనుక అది ఇవ్వడం జరగదు ఇంకా ఏదైనా ప్రత్యేకంగా information కావాలంటే, వేరే ప్రశ్న వేస్తే సమాధానం చెప్పుతాను

శ్రీ ఎ సర్వేశ్వరరావు: ఈ Private operators roads వేసిన తరువాత ఈ పథకం ఆలోచనలో ఉన్నదని చెప్పారు అనుకోండి ఒకవేళ వాళ్లు వేస్తాము అన్నట్లయితే, will the number of buses to be permitted to be plied by the private operators, depend upon the length of the roads to be laid by the private operators?

Sri B V Gurumoorthy: Again, we are going into the details of the proposition before the Government The Government has not come to any decision with regard to allowing the private operators to lay the roads and also run their services for a specified period The whole thing is under examination and before the Government comes to a conclusion, Sir, I am not in a position to divulge more details

శ్రీ జి భావనయ్య: దాంట్లో ఒక విషయం వున్నదండి, the private operators could be permitted to open up new roads and then run transport services Does it mean that the Government should not build roads and the private enterprises should be permitted to build up new roads?

Sri B. V Gurumoorthy: The questioner is anticipating many things which the Government itself has not commit-

ted I said there is a proposal that private operators or persons should be permitted to lay roads and also run their services, that is the proposition But so far we have not decided anything as a matter of policy So, other details cannot be given at this stage, Sir

Mr Speaker It only applies to cases where private operators voluntarily come forward to put roads themselves and then ask for permission to ply their own services

LAYING OF ROADS BY PRIVATE BUS OPERATORS

964—

*706 (2473) Q.—*Sri A Sarveswara Rao* Will the hon Minister for Labour and Transpost be pleased to state

(a) whether the Government evolved any scheme by which the private bus operators could be pursuaded to open up new roads and then run transport services, and

(b) if so, the benefit which attracts the Private Sector ?

Sri B V. Gurumoorthy (a), (b) This question is identical with the previous one and the answer is also just the same, Sir

STANDARDISATION OF DESTINATION BOARD ON R T C BUSES

965—

*2460 Q —*Sarvasri M Pitchaiah and C. K Narayana Reddy (Put by Sri S Vemayya)* Will the hon Minister for Labour and Transport be pleased to state

(a) whether the Government are aware of the inconvenience caused to the general public who are not conversant with the English on account of the fact that the Andhra Pradesh State Road Transport Corporation buses which are plying in the twin cities of Hyderabad and

Secunderabad are provided with sign-boards written only in English, and

(b) if so, the steps taken by the Government to remove the difficulties of the public?

Sri B V Gurumoorthy (a) The Andhra Pradesh State Road Transport Corporation has reported that so far no complaint expressing inconvenience regarding the destination boards exhibited on the buses operated in the twin cities have been received by them,

(b) As Hyderabad is a cosmopolitan city with a large number of floating population, Corporation considers it more suitable to have the sign boards in English rather than in any other language However, the question of standardisation of destination boards is engaging the attention of the Corporation

శ్రీ సి కె నారాయణరెడ్డి (పైలేరు) ఈ question వేసినప్పుడు, R T C receive చేయకుండా పోయిఉండవచ్చు అయితే మీ దృష్టికి మేము తెస్తున్నాము కదండి! అందువల్ల దీనిమీద ఏమిచర్య తీసుకొంటున్నారు? అది చాలా అవసరం ఎందుకంటె, ఇంగ్లీషు, ఉర్దు, తెలుగు పెట్టడంవల్ల ఇది solve అవుతుంది ఇది cosmopolitan city కాబట్టి, దానిని ఆలోచన చేస్తారా? M L A గా మేము మీ దృష్టికి తెస్తున్నాము కాబట్టి?

శ్రీ బి వి గురుమూర్తి M L As గా తెస్తున్నారు, సంతోషమే ఇది cosmopolitan city floating population ఎక్కువఉంది Boards కేవలం ఇంగ్లీషులో వేసినట్లయితే పెద్దవిగా వేయడానికి వీలుంటుంది లేక ఇంగ్లీషు, తెలుగు, ఉర్దు లేక ఇంకొక భాష ఏదైనా ఈ విధంగా మూడు భాషలలో వేయాలంటే మాత్రం అక్షరాలు చిన్నవిగా ఉంటాయి బోర్డులు మాత్రం పెద్దవిగా ఉంటాయి అటువంటప్పుడు సరిగా కన్పడకుండా ఉంటుంది కనుక standardization అనే విషయాన్ని మీరు చర్చించాలని ప్రభుత్వము Corporation కు వ్రాసింది అందులో వారికి స్పష్టంగా చెప్పింది తెలుగు, ఇంగ్లీషు, హిందీ ఇవిమాత్రం తప్పకుండా ఉండాలని ఇదిగాక, ఉర్దు ఎక్కడైతే ఎక్కువగా వ్యాప్తంగా ఉంటుందో, అక్కడ ఉర్దుభాషకూడా Boards మీద వ్రాయాలి అని వారికి సలహా ఇచ్చినారు Corporation వారుదానిని examine చేస్తున్నారు

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య: ఈ standardization తేలలేదు కాబట్టి అసలు Boards ఏమీ లేకుండాఉండే పద్ధతిని అవలంబిస్తున్నారా? ఎందు కంటె కొన్నిచోట్ల అసలు బోర్డులేఉండవు అవి ఎక్కడికి పోతాయో తెలియడం లేదు

Sri B V Gurumurthy That is an extreme case.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య No Sir it is an ordinary case, but the result is extreme మేము చాలాసార్లు చెప్పాము Boards లేపండి అని చెప్పితే, మాకు ఇంకా ఇవ్వలేదండని ఒకరు అంటారు, ఇంకా తయారు కాలేదని ఒకరంటారు మేము కొన్నిసార్లు ఒక బస్సుఎక్కి మళ్ళీ ఆ బస్సు అక్కడికి పోయేదికాదని తెలుసుకొని, ఇంకొక బస్సు ఎక్కవలసి వచ్చింది అటువంటిసందర్భాలు ఉన్నాయి ఎందుకంటే, అసలు destination boards ఉండవు అందువల్ల ఏదైనా ఒక language లో destination boards తప్పకుండా పెట్టాలని తిరిగి orders ఇస్తారా?

శ్రీ బి వి గురుమూర్తి నేను మనవి చేశాను Standardization of destination boards విషయం చర్చలో ఉన్నది మేముకూడా సలహా ఇచ్చినాము అనేమాట కూడా చెప్పినాను కనుక అటువంటిదేమైనా ఉంటే, మా దృష్టికి తెస్తే, మేము Corporation వాళ్లకు చెప్పుతాము వాళ్లు అవి సరి పెడతారు

శ్రీ జి బాపనయ్య మన ఆంధ్ర ప్రాంతములోను, హైదరాబాదు ప్రాంతములోను English, Telugu, Urdu ఉండడం మంచిది మన రాష్ట్ర ములో Urdu పెట్టడం సబబుగాని, హిందీ పెట్టడం ఏమి సబబు? హిందీరాని వాళ్లు చాలామంది ఉన్నారు, మనకురాని భాషను ఎందుకు పెట్టాలి? కనుక ఈ standardisation విషయంలో ఇది తిరిగి ఆలోచిస్తారా?

శ్రీ బి వి గురుమూర్తి మనకు మాతృభాష తెలుగు, రాష్ట్రభాష హింది, అంతర్ రాష్ట్రీయభాష ఇంగ్లీషు గనుక ఇవి తప్పనిసరిగా ఉండాలి మరి ఎక్కడైతే ఉర్దు ఎక్కువగా వాడబడుతుందో అక్కడ ఉర్దూకూడా ప్రాయోలని అన్నాము కనుక హిందీ ప్రాయకూడదు ఉర్దూనే ప్రాయాలి అంటె, మన రాష్ట్రభాష హిందీగాని ఉర్దుకాదు హిందీ ఇప్పుడు compulsory subject కూడా schools లో అలాంటప్పుడు చాలామందికి హిందీ తెలియదు అనేది ప్రభుత్వము ఒప్పుకోదు మన Constitution లో హిందీభాషకు ప్రత్యేకత ఉన్నది గనుక దానికి ప్రాధాన్యత ఇవ్వబడింది

DESTRUCTION OF RECORDS IN THE OFFICE BUILDING OF THE WORKERS' UNION OF THE VAZIR SULTAN TOBACCO COMPANY

966—

*2462 (S) Q —*Sri Ramachandra Rao Deshpande (Put by Sri P Rajagopala Naidu)* Will the hon Minister for Labour and Transport be pleased to state

(a) whether the Government is aware that on 15–10–1963 the office building of the Workers' Union of the Vazir Sultan Tobacco Company, Hyderabad was blasted causing destructions of the important records, vouchers and files etc , and

(b) has the Government received representations regarding a speedy enquiry of the same , if so, the action taken in respect thereof ?

Sri B V Gurumoorthy (a) Yes, Sir

(b) Yes The Inspector General of Police was instructed to complete the investigation expeditiously

ADONI COTTON MILLS

967—

*2795 Q —*Sri P Satyanarayana (Put by Sri Mohammed Tahaseel) (Bhadrachalam)* Will the hon Minister for Labour and Transport be pleased to state

(a) whether it is a fact that works committee has not yet been constituted by the management of Adoni Cotton Mills , and

(b) whether it is a fact that canteen has not been provided for the women by the above management

Sri B V Gurumoorthy (a) Yes, Sir

(b) Yes, Sir

PAPERS LAID ON THE TABLE

Rules made under the Andhra Pradesh Gram Panchayats Act, 1964

Dr M Channa Reddy Sir I beg to lay on the Table under sub section (5) of section 217 of the Andhra Pradesh Gram Panchayats Act, 1964 a copy of the Rules made in exercise of the powers conferred by clause (8) of section 2, section 3, sub-section (1) of section 9, section 10, sub-section (2) of section 148, sub-section (1) of section 217 read with proviso to section 149 of the Act which have been published in the Andhra Pradesh Gazette through the Government Orders mentioned below.

Sl No	Number of Government Order and date	Details of the Gazette in which the rules have been published
1	G O Ms No 119 Panchayati Raj Department, dated 19-2-1964	Rules supplement to Part VII Extraordinary of the Andhra Pradesh Gazette dated 20-2-1964.
2	G O Ms No 120, Panchayati Raj Department, dt 19-2-1964	,,
3.	G O Ms No 121, Panchayati Raj Department, dt 19-2-1964	,,
4	G O Ms No 122, Panchayati Raj Department, dt 19-2-1964	,,
5.	G. O. Ms No 123, Panchayati Raj Department dt 19-2-1964.	,,
6	G O Ms No 124, Panchayati Raj Department, dt 19-2-1964	,,

Mr Speaker Paper laid on the Table.

G O Ms No 7 Panchayati Raj (Programme IV) Department dated 4—1—1964 made under Sub-Section (1) of Section 69 of the Andhra Pradesh Panchayat Samithis and Zilla Parishads Act, 1959

Dr M Channa Reddy Sir, I beg to lay on the Table under sub-section (2) of section 69 of the Andhra Pradesh Panchayat Samithis and Zilla Parishads Act, 1959, a copy of G O Ms. No 7, Panchayati Raj (Programmes IV) Department dated 4-1-1964 made in exercise of the powers conferred by sub-section (1) of section 69 of the said Act and published in Rules Supplement Part VII of the Andhra Pradesh Gazette dated 13-2-1964.

Mr. Speaker Paper laid on the Table

శ్రీ జి బాపనయ్య ఎంచాయితీ ఎలెక్షన్లు ఎప్పుడు ప్రారంభమవుతాయి?

డా యమ్ చెన్నారెడ్డి ఇప్పుడున్న షెడ్యూల్ ప్రకారం మే లో నామినేషన్స్ ఫైల్ చేసే కార్యక్రమం ప్రారంభం అవుతుంది మూడు నాలుగు రోజులలో మంత్రివర్గం నిర్ణయం చేసిన తరువాత మే లో ఎప్పుడు అవుతుందో తెలుపగలను.

ANNUAL FINANCIAL STATEMENT (BUDGET) FOR THE YEAR 1964-65—VOTING OF DEMANDS FOR GRANTS

Demand No	*XX—Agriculture*	*Rs 5,37,11,900*
Demand No	*XXI—Fisheries*	*Rs 53,44,500*
Demand No	*XXII—Animal Husbandry*	*Rs 2,35,07,100*
Demand No	*XXXVIII—Forest Department*	*Rs 1,76,66,300*
Demand No	*XLV—Capital Outlay on Schemes of Agricultural Improvement and Research*	*Rs 27,66,000*
Demand No	*LIII—Capital Outlay on Forests*	*Rs 14,02,000*

(Mr Deputy Speaker in the Chair)

శ్రీ ఎ సర్వేశ్వరరావు అధ్యక్షా, ఈ పద్దులో వ్యవసాయంతో బాటు అడవులు, చేపలు, పశుసంపద ఇవన్నీ కలసిఉండటంచేత ఇది ఆహార సమస్యకు

తీసుకోవలసిన అవసరం కనబడుతోంది ఒక వ్యక్తి తన ఆహారానికి ఖర్చుపెట్ట గలిగిన శక్తి అతని ఆదాయం మీద ఆధారపడిఉంటుంది భారతదేశం మొత్తం మీది లెక్కవేస్తే ఈనాడు ఒ వ్యక్తి 50 పైసలకంటె ఎక్కువ ఖర్చుచేసే పద్ధతిలో లేడు ఆ ఖర్చుచేసే శక్తి కూడ ఆదాయం కావచ్చును, అప్పు కావచ్చును మనిషి యొక్క purchasing capacity ఆతని యొక్క ఆదాయస్థితిగతులను ఎప్పటిలో పెట్టుకుంటే, ఈ ఆహార ధరలు పెరగడం, ఉత్పత్తి తగ్గడం ఆలోచిస్తే, మనిషి శరీరం ఎలా ఉన్నదీ, అధికోత్పత్తికి ఏమి చేయాలి అనే సమస్యలు అర్థం చేసుకొని పరిష్కారం చేసుకొనుటకు మార్గం కనబడుతోంది ఇప్పుడు ఈ ధరలను అదుపులో పెట్టవలసిన అవసరం ఉన్నది పెస్టు గోదావరి జిల్లాలో N G O's stores ధరలు గత సంవత్సరానికి, ఈ సంవత్సరానికి ఉన్న వ్యత్యాసాలు చెబుతాను గత సంవత్సరం కందిపప్పు 1 కిలో 75 నయ పైసలుంటే ఇప్పుడు 106 నయ పైసలు, శనగపప్పు 58 ఉంటే, ఇప్పుడు 70, మినపపప్పు 75 ఉంటే, ఇప్పుడు 85, పెసరపప్పు 58 ఉంటే ఇప్పుడు 80, చాయపప్పు 72 ఉండేది ఇప్పుడు 95, నువ్వుల నూనె 212 ఉండేది ఇప్పుడు 255, శనగ నూనె 170, ఇప్పుడు 200, మిర్చి 259, ఇప్పుడు 300, కుంకుళ్లు 88, ఇప్పుడు 95, చింతపండు 70, అది పెరగలేదు, మైదాపిండి 55 ఉన్నది 60 అయినది, ధనియాలు 70 నుంచి 106 నయ పైసలు పెరిగినది ఇక్కడివారంతా బియ్యం మీద ఆధారపడతారు గనుక బియ్యం ధర క్షీణ దశలోకి వస్తోందని తెలుస్తోంది దీని ధర కంట్రోలు చేయుటకు అక్కడక్కడ చౌక డిపోలు పెట్టామన్నారు ఇవి చాలవు ఇంకా డిపోస్ కావాలి వీటికి మార్కెటింగ్ ఫెడరేషన్ సప్లై చేస్తోంది 1 కిలో బియ్యం 47 పైసలకు అమ్ముతున్నారు ఈ బియ్యం డిస్ట్రిబ్యూషన్‌కు పంచదారకు ఉపయోగించే కార్డ్సు ఉంచుకోమన్నారు పెద్దవారికి 3 కిలోస్, చిన్నవారికి 1½ కిలోస్ ఇస్తున్నారు. ఈ బియ్యం నెలలో 6 రోజులకే సరిపోతాయి, మిగతా 24 రోజులకు కావలసిన బియ్యం ఇతరత్రా కొనుక్కోవాలి, అనగా ఎక్కువ ధర పెట్టి కొనుక్కోవాలి ఈ ధరలను అదుపులో పెట్టాలి మనం అధికాహారోత్పత్తిని గురించి ఆలోచించేటప్పుడు దానికి ఆటంకంగా ఉన్న factors ఏమిటో తెలుసుకొని వాటిని తొలగించాలి అడ్డంగా ఉన్నవి నిన్న రెండుమూడు కారణాలు చెప్పాను కొత్త భూమి సాగులోకి వచ్చినా తగినంతగా ఉత్పత్తి జరగపోవడానికి incentives లేవు రైతుకు కావలసిన incentives ఏమిటి? (1) అధిక శిస్తులు తగ్గించాలి, (2) భూములు లేని వారికి భూములు ఇవ్వాలని చెప్పారు ఇది చేస్తే కొంత relief, incentive వచ్చి అధికోత్పత్తి జరుగుతుంది ఇక్కడ గౌ సభ్యులు

కొందరు ఆగ్రహంచేత, కొంచెం దురాగ్రహంగా నిందాగ్రహంగా కూడ మాట్లాడుతున్నారు ఇది ఒక మహా యజ్ఞము ఈనాడు ఆగ్రహం పెంచితే శివతాండవం క్రింది వస్తుంది శివతాండవం కాదు కోరేది అన్నపూర్ణ పంటల నృత్యం కావాలి అందరి సహకారం కావాలి ఒక్క వ్యవసాయశాఖ మాను కొంటేనే సరిపోదు, దానితోబాటు రివెన్యూ శాఖ, ఇర్రిగేషన్ శాఖ, కో-ఆపరేషన్ శాఖలు మానుకోవాలి యీ మూడింటిని సమన్వయించి సహకారంగా పని చేస్తే యీ అధికాహారోత్పత్తి ఉద్యమం విజయవంతం అవుతుంది దెజవాడ నుంచి ఏలూరు వరకు 40 మైళ్ళ పొడవు గల ఏలూరు కాలవ ఉన్నది ప్రారంభం 10 వేల ఎకరాలు ఒక ప్రక్క నాసి అయ్యేది కృష్ణా బేరేజి నిర్మాణం అరువాత దాదాపు ఒక లక్ష ఎకరాలు అవుతోంది అయితే ఆ కాల్వకు మరమ్మతులులేవు వెడల్పు చేయడం తూములు మార్చుచేయడం లేదు పంటలు దెబ్బతింటున్నవి ఒక్క ఇర్రిగేషన్ డిపార్టుమెంటే గాక Food and Agriculture Department కూడ శ్రద్ధ తీసుకు చేయాలి అప్పులుసప్పులు వచ్చేటప్పటికి చాల కష్టముగా ఉన్నది ఒక ఉదాహరణ మనకు తెలుసు మా ముఖ్యమంత్రిగారు అప్పు కోసం దరఖాస్తు చేస్తే 6 నెలలకు వచ్చిందది ఇక సామాన్యుడు దరఖాస్తు చేస్తే 6 సంవత్సరాలు అవుతుందో, 60 సంవత్సరాలు అవుతుందో తెలుసు అప్పు ధారాళంగా రావాలి ఎవరైన దుర్వినియోగం చేస్తే కఠినంగా శిక్షించండి ప్రభుత్వ లెక్కల ప్రకారం 80 కోట్లు వ్యవసాయదారులకు అప్పులు కావాలి మనం ఇప్పుడు 20 కోట్లు ఇస్తున్నాము ఇది చాలదు ఇంకా ఎక్కువగా ఇస్తే రైతుకు కొంతవరకు సహాయం చేయడానికి వీలవుతుంది తరువాత రివెన్యూకు సంబంధించి ఉన్న నిబంధనలు కొంచెం సడలిస్తే ఆహారోత్పత్తికి ఉపయోగపడుతుంది వరదలు, వాగులు వస్తే relief ఇవ్వడంలేదు రెండు సంవత్సరాల వరకు relief లేదు, రెమిషన్ ఇవ్వడంలేదు పైగా అదనంగా శిస్తు కట్టలంటే కష్టముగా ఉన్నది ఉత్సాహం లేకుండా ఉన్నది వాగులు వరదలు రావడంవల్ల పంట నష్టం అవుతోంది అక్కడ చాల తక్కువఖర్చుతో ప్రొటెక్టుకట్టే అవకాశాలున్నాయి అవి కట్టితే ఎంతో పంట save అయ్యే అవకాశం ఉంది దీనివల్ల అధికాహారోత్పత్తికి మేలు చేకూరుతుంది

పంచదార ఫ్యాక్టరీల విషయం ఉన్నది పంచదార ఫ్యాక్టరీ పెట్టడంవల్ల తప్పులేదు దగ్గరదగ్గర 1½ కోట్లు ఖర్చుపెట్టుతున్నాము షేరు ధనం 25 లక్షలు కట్టమంటున్నాము ఈ 25 లక్షలకూ—మొదట 15 లక్షలు కట్టండి, తరువాత

10 లక్షలు కట్టండి అంటున్నాము కొన్ని చోట్ల 10 లక్షలు కట్టినా మిల్లు ప్రారంభించమని చెప్పారు ఈ పద్ధతి మంచిదికాదు గవర్నమెంటు గ్యారంటీస్ చాల ఉన్నవి గనుక ప్రభుత్వ కంట్రోలు ఎక్కువఉండాలి Limited liability తీసేసి unlimited liability పెట్టాలి బిల్డింగ్స్ మీద, construction మీద, అన్నింటిమీద కంట్రోలు ఉండాలి Sugar Advisory Board ప్రారంభిస్తున్నారు పూర్వం ఉత్పత్తిదార్ల సంఘం తరఫున ప్రాతినిధ్యం ఇచ్చారు ఈనాడు ప్రాతినిధ్యం తీసేస్తున్నారు ఆ ప్రాతినిధ్యం తప్పక ఇవ్వాలి చెరుకు ఉత్పత్తిదారులు డబ్బు కోసం వచ్చినప్పుడు ఫ్యాక్టరీస్‌లో కొందరు సకాలములో ఇస్తున్నారు, కొందరు తిప్పుతున్నారు, మరికొందరు ధర తగ్గించి ఇస్తున్నారు Sugar Regulation Act ప్రకారం సక్రమంగా వ్యవహరించనివారిని శిక్షించాలి వ్యవసాయదారులు Sugarcane సప్లై చేయకపోతే చర్య తీసుకోండి మిల్లు యజమానులు డబ్బు ఇవ్వకపోతేకూడ చర్య తీసుకోవాలి రు 5 1/2 లు అముదాలవలస ఆ ప్రాంతంలో ఇస్తున్నారు, కాని చట్టం ప్రకారం రు 53 ఇవ్వాలి ఇటువంటి అవకతవకలు ఉంటే ప్రభుత్వం గట్టి చర్యలు తీసుకుంటే ఈ సమస్యా పరిష్కారానికి తోడ్పడుతుంది ఈ చర్య తీసుకొంటారని, అధికాహారోత్పత్తి కోసం ప్రయత్నం చేస్తారని, ధరల తగ్గింపు విషయంలో కృషి చేస్తారని చక్కని పరిస్థితులు కల్పిస్తారని ఆశిస్తూ సెలవు తీసుకొంటున్నాను

శ్రీ ఎ బలరామిరెడ్డి అధ్యక్షా, ఈ demand కు సంబంధించిన చర్చలో 12 మంది గౌరవ సభ్యులు పాల్గొన్నారు అనేక సూచనలు చేశారు మొట్టమొదట ఎ రామచంద్రారెడ్డిగారు మాట్లాడుతూ "అధికాహారోత్పత్తిలో ఈ ప్రభుత్వం చాలమటుకు fail అయింది అనుకొన్న ప్రకారం production జరగడంలేదు 63-64 సంవత్సరానికి 76 లక్షల టన్నుల ఉత్పత్తి పెచ్చుతుందని మంత్రిగారు వారి నివేదికలో యిచ్చినారు కాని అది మూడవ పంచవర్ష ప్రణాళికాంతానికి 90 97 లక్షల టన్నుల వరకు పెంచుతాము అని చెప్పినారు ఇంక రెండు సంవత్సరాలలో 14 97 లక్షల టన్నులు పెరగాలి ఇది ఏ విధంగా ఉత్పత్తి చేయగలరు ? ఇది సాధ్యమా" అని వారు అనేక సందేహాలు వెలిబుచ్చినారు మన ఆంధ్రప్రదేశ్‌లో ఆహారోత్పత్తి చాలా బాగా ఉన్నది ప్రతి సంవత్సరము పెరుగుతూఉన్నది దానికి ఏమాత్రం సందేహం లేదు 50-51 సంవత్సరం నుంచి జరిగినటువంటి కృషి చూస్తే, సాధించినటువంటి ఫలితాలను చూస్తే ఈ సందేహానికి ఏమాత్రం తావు ఉండదని నేను వారికి మీ ద్వారా మనవిచేస్తు

న్నాను 1950-51లో 40 10 లక్షల టన్నులు ఆహారధాన్యాలను, అన్ని ధాన్యాలను మనం ఉత్పత్తి చేసుకుంటున్నాము 60-61 సంవత్సరం వచ్చేటప్పటికి అంచే ద్వితీయ పంచవర్ష ప్రణాళిక ఆఖరికి 63 19 లక్షల టన్నులవరకు పెరిగింది మూడవ పంచవర్ష ప్రణాళిక 5 సంవత్సరాలలో 27 7 లక్షల టన్నులు ఉత్పత్తి చేసుకొనేదానికి potential పెంచి మూడవ పంచవర్ష ప్రణాళిక అంతానికి 90 97 లక్షల టన్నులు ఉత్పత్తి చేయాలని ప్రభుత్వం పూనుకున్నది దీనిని target గా పెట్టుకున్నాము దీనివల్ల ఉత్పత్తికి కావలసిన potential ఏవిధంగా create చేయదలచినారని అడగవచ్చు దానికిగాను మన రాష్ట్రంలో అనేక పెద్ద నీటి వనరులు, చిన్న నీటి వనరులు భారీ ప్రాజెక్టులు అనేకం ప్రారంభించుకున్నాము ఇవి పూర్తి అవుతున్నాయి ప్రతి సంవత్సరం ఈ ప్రాజెక్టుల వల్ల మనకు కలుగుతున్నాయి ఎక్కువ భూమి నీటి పారుదలక్రిందికి వస్తున్నది ఒకసారి యీవిధంగా జరిగినటువంటి కృషిచూస్తే 1965-64 సంవత్సరాలు క్రొత్తగా ప్రారంభించుకున్న ప్రాజెక్టులవల్ల 6 772 లక్షల ఎకరాలు సాగులోకి వచ్చినది అది 64-65కు 7 59 లక్షలవరకు పెరిగే అవకాశం ఉన్నది 65-66 వరకు 8 149 లక్షల టన్నులవరకు పెరిగే అవకాశం ఉన్నది ఈ క్రొత్త ప్రాజెక్టులవల్ల అదనంగా భూమి నీటి పారుదలక్రిందకు వచ్చేటటువంటిది ఈ మాదిరిగా ప్రతి సంవత్సరం పెరుగుతూ ఉన్నది అంతేకాకుండా Minor Irrigation కు అనేక బావులు త్రవ్వేదానికి ఋణాలు ఇస్తున్నాము చిన్న చెరువులు repair చేస్తున్నాము వీటిక్రిందకూడ క్రొత్తభూమి ఎక్కువగా సాగులోకి రావడంవల్ల potential పెరిగే అవకాశం ఉన్నది మీకందరకు తెలుసు రెండుమూడు సంవత్సరాలలో మనం ఎరువు విషయంలో చాల ముందుకు పోయినాము అని చెప్పడానికి నాకు చాలసంతోషంగా ఉన్నది ఒకప్పుడు ఈ ఎరువులు black market లో దొరికేవి అనే విషయం మీకందరకు తెలిసిన విషయమే ఈ సంవత్సరం మనం ఖర్చుపెట్టుకున్నదిపోను 150 వేల పౌనుల ఎరువు మన గిడ్డంగులలో నిలవ ఉన్నది కొన్నికోట్ల రూపాయల ఎరువు నిలవ ఉన్నది 63-64 సంవత్సరంలో జనవరి ఆఖరుకు 2 లక్షల 70 వేల టన్నులు ఎరువులు వాడుకున్నాము ఈ సంవత్సరం అంత్యానికి 4 లక్షలవరకు పెంచాలనే ఉద్దేశ్యం నాకు ఉన్నది 64-65లో 4 లక్షల టన్నుల ఎరువును 5 లక్షల టన్నులవరకు పెంచాలనే ఉద్దేశ్యంతో ప్రభుత్వము ముందుకు పోతున్నది ఎరువులకు ఏమాత్రం కొరతలేదు Irrigation సౌకర్యాలు పెంచడంవల్ల minor irrigation పనులు జాస్తిగా జరగడంవల్ల అందులో క్రొత్తభూమి సాగులోకి రావడంవల్ల ఎరువులు ఎక్కువ ఉత్పత్తి చేయ

డంవల్ల, సరఫరా చేయడంవల్ల, Land కు development కార్యక్రమాలు చేయడంవల్ల మంచి విత్తనములు యివ్వడంవల్ల —వీటన్నిటివల్ల ఉత్పత్తి పెరిగింది అనేదానికి ఏమాత్రం సందేహం లేదు కాబట్టి మూడవ పంచవర్ష ప్రణాళిక ఆఖరుకు మనం ఆశించినవిధంగా 90 97 లక్షలటన్నుల ధాన్యాన్ని ఉత్పత్తిచేసేదానికి కావలసినటువంటి potential create చేసేదానికి ఏమాత్రం సందేహం లేదు ఆ potential, ఆ target ను fulfil చేస్తాము అని ధైర్యంగా మీఎదుట పెడుతున్నాను ఒక విమర్శ చేయవచ్చు ఒక్క potential మాత్రం create చేస్తున్నారు ఆ ప్రకారం ధాన్యం ఉత్పత్తి అయిందా? అని అడగవచ్చు 61-62 సంవత్సరంలో 66 66 లక్షల టన్నుల ధాన్యం ఉత్పత్తి చేసేదానికి కావలసిన potential దేంలో create చేస్తాము అని చెప్పినాము, చేసినాము కాని ఆ సంవత్సరం actual గా Bureau of Economics వారు publish చేసిన లెక్కలు చూస్తే 74 87 లక్షల టన్నుల ధాన్యాన్ని మనం ఉత్పత్తి చేసుకోగలిగాము 62-63 సంవత్సరం 70 87 లక్షల టన్నుల ధాన్యాన్ని ఉత్పత్తిచేసేదానికి కావలసిన potential create చేసినాము ఆ సంవత్సరం Bureau of economics వారు యిచ్చిన లెక్కలు expected actual production figures కొంతమటుకు వచ్చినవి కాని వివరాలు పూర్తిగా వారిదగ్గర లేవు కాని దాని ప్రకారం 70 87 లక్షల టన్నులు ధాన్యాన్ని మనం ఉత్పత్తి చేసుకున్నాము అదేవిధంగా 63-64 సంవత్సరంలో కూడ 76 లక్షలటన్నులు ఉత్పత్తి చేసుకోవాలని target పెట్టుకున్నాము ఈ ఉత్పత్తి యింకా పెచ్చుగా పెరిగే అవకాశం ఉన్నదని నేను సభ్యులందరికి మనవి చేస్తున్నాను ముఖ్యమంత్రిగారి budget ప్రసంగంలో మొత్తం ఆంధ్రప్రదేశ్ లో అన్నిజిల్లాలలో ఉండేటటువంటి వాతావరణ పరిస్థితిలో ఈ పంటలకు తగిన కీడులు వీటినిగురించిచెప్పి ఆహార ధాన్యాలు కొంతమటుకు పెనకపడే అవకాశం ఉన్నదని చెప్పినంత మాత్రాన ఇదేదో చెడిపోయింది, targets అంతా fail అయిపోయినాయి Agricultural production అంతా లేదు ఇదంతా చెడిపోయింది Agriculture department fail అయినదని చేసేటటువంటి విమర్శలు న్యాయమైనవి కావని నేను మీకందరకు తెలుసునని మనవి చేస్తున్నాను. మనం వేస్తుకున్న target ప్రకారం మనం ముందుకు పోతున్నాము 97 97 లక్షల టన్నులు ఉత్పత్తి చేసేటటువంటి దానికికావలసిన protential create చేస్తున్నప్పటికీ 61-62, 62-63 లెక్కలను బట్టి, అంతకంటె పెచ్చుగా సాధించగలము అనే ధైర్యంతో ముందుకు పోగలము అని చెపుతున్నాను ఇంకోవిషయం చెప్పినారు Hand-book of

Statistics లో నుంచి చెప్పినట్లు వారు చెప్పారు 56-57 సంవత్సరంలో మొదటి పంచవర్ష ప్రణాళిక అంతమైనది ఆంధ్రదేశంలో అన్నిపంటలలో ఉత్పత్తి 60-61 సంవత్సరం రెండవ పంచవర్ష ప్రణాళిక ఆఖరికి వచ్చేసరికి చాల తగ్గిపోయిందని వారు చెప్పినారు 60-61 సంవత్సరంలో దేశంలో కలిగిన పరిస్థితివల్ల కొంతమటుకు తగ్గినమాట వాస్తవమే ఆసంవత్సరం వర్షాభావం చాలపెచ్చుగా ఉన్నది రాష్ట్రం మొత్తంమీద 40 inches వర్షంపడే ప్రాంతాలు ఉన్నాయి కాని ఆ సంవత్సరం వర్షం 33 6 inches మాత్రమే పడ్డది అందువల్ల 60-61 సంవత్సరంలో కొంతమటుకు వేరుసెనగగాని యితర పంటలలో production తగ్గినమాట వాస్తవమే కాని మొదటి పంచవర్ష ప్రణాళికలో రెండవ పంచవర్ష ప్రణాళిక పోల్చి చూసుకున్నప్పుడు 1951-52 నుంచి 1955-56 వరకు average production లెక్కలు తీసుకుంటే rice 1014 పౌనులు ఒక ఎకరాకు ఉత్పత్తి చేసుకోగలిగినాము, Groundnut 752 పౌనులు, Sugar Cane 6,231 పౌనులు, Cotton 50 పౌనులు, tobacco 710 పౌనులు రెండవ పంచవర్ష ప్రణాళిక average తీసుకుంటే బియ్యం 1,092 పౌనులవరకు పెరిగింది జవారు 463 పౌనులు పెరిగింది Groundnut 760 పౌనులు పెరిగింది, Sugar cane 7,697 పౌనులు Cotton 759 పౌనులకు పెరిగింది Tobacco 747 పౌనులు అయింది దీనినిబట్టి average percentage లెక్కలుకడితే మొదటి పంచవర్ష ప్రణాళికలోకంటె రెండవ పంచవర్ష ప్రణాళికలో మన ఉత్పత్తి బియ్యం 8% పెరిగింది జవారులో 18% పెరిగింది Groundnut 1% మాత్రం పెరిగింది Sugarcane 29% పెరిగింది Cotton 16%, tobacco 5% పెరిగినట్లు లెక్కలు తేలింది వారు ఏ లెక్కలలో నుంచి quote చేసినారో ఆ లెక్కలలో నుంచే నేను ఈ figures యిస్తున్నాను వారు ఏ మాత్రం సందేహపడ నవసరం లేదని మీద్వారా మనవిచేస్తున్నాము ధరల విషయం ప్రస్తావించినారు ధరలు విపరీతంగా పెరిగిపోతున్నాయి బియ్యంధరలే కాకుండా బెల్లంవగైరా ధరలన్నీ పెరిగిపోతున్నాయి కందిపప్పు యితర పప్పు ధాన్యాలధరలు పెరిగి పోతున్నాయని చెప్పినారు ధరలు పెరిగిపోతున్నాయని చెప్పినారు ధరలు పెరిగినమాట వాస్తవమే నేనుకూడ ఒప్పుకుంటున్నారు కాని ఈ ధరలు కేవలం ఆంధ్ర ప్రదేశ్‌లో ఉత్పత్తికి ఖర్చుకు సంబంధించినటువంటిది మాత్రంకాదు యావద్భారత దేశంలో ధరలపైన మన ఆంధ్రప్రదేశ్ ధరలుకూడ పెచ్చు తగ్గులు అవుతూ ఉండడం సహజం అంతేకాదు దక్షిణ Zone లో మన రాష్ట్రం ఉన్నది దక్షిణ ప్రాంతంలో ఉండే ఏ రాష్ట్రంలో ధర కొంతమటుకు పెరిగినమాట వాస్తవమే

కాయధాన్యాలు చెప్పినారు కందులు, పప్పులు వగైరా చెప్పినారు ఇవిమనకు చాలినంతగా మనం ఉత్పత్తి చేసుకోవడంలేదు మధ్యప్రదేశ్ నుంచి ఎక్కువగా వస్తూ ఉండేటటువంటివి అంతేకాకుండా ఉత్తరహిందూస్థానంలో ఈ సంవత్సరం cold-wave రావడంవల్ల సర్వనాశనం అయిన విషయం మనం పత్రికలలో చూస్తున్నాం

ఈ పప్పులు వగైరా ధాన్యాలు మనకు యితర రాష్ట్రాలనుండి రావడం తగ్గింది అందువలన వీటిధరలు కొంతవరకు పెరిగినమాట వాస్తవం వీటిధరలను అదుపులో పెట్టడానికి ప్రభుత్వం అనేక కార్యక్రమాలను తీసుకుంటున్నది ఆ విషయం తమకు తెలుసు ప్రస్తుతం మన రాష్ట్రంలో 850 fair price shops వున్నాయి కన్స్యూమర్స్ కో-ఆపరేటివ్ సొసైటీలు, ఎంప్లాయీస్ కో-ఆపరేటివ్ సొసైటీలు వున్నాయి వాటివల్లనే ధరలు అదుపులో వుంటాయని ప్రభుత్వం అనుకోవడం లేదు అందుకని, బియ్యం, అక్కుళ్ళు, మనరాష్ట్రంలో ప్రజలు ఎక్కువగా వుపయోగించే ధాన్యంయొక్క ధరలు అదుపులో వుంచాలనే ఉద్దేశంతో కలెక్టర్సుకు ఉత్తర్వులు యిచ్చాము వారికి వ్రాశాము అక్కడ వుండే వ్యాపారస్థులను సమావేశపరచి, మిల్లర్సుయొక్క సహకారంతో, కోస్తా జిల్లాలలో 5ని nP ల కంటే ఎక్కువ చిల్లర వ్యాపారస్థులు అమ్మకూడదని ఉత్తర్వులు చేశాము అనేకమంది కలెక్టర్సు, ఆ ప్రకారంగా ఏర్పాటుచేస్తే మిల్లర్సు యొక్క అనుమతికూడా పొంది యిక్కడికి వ్రాశారు అయితె, ఒకటి రెండు జిల్లాలలో యింకా అది పూర్తిగా, యింకా అమలుజరపలేదు తిరిగి వారికి వ్రాస్తున్నాం టెలిగ్రామ్స్ యివ్వమని సివిల్ సప్లయిస్ వారికి యివ్వడం జరిగింది ముఖ్యంగా తూర్పు గోదావరి, పశ్చిమ గోదావరి, కృష్ణా, గుంటూరు, నెల్లూరు జిల్లాలలో 5ని nP ల కంటే ఎక్కువగా retail, అమ్మకూడదని చెప్పడం జరిగింది అదేవిధంగా తెలంగాణాలో కూడా నిజామాబాద్ జిల్లా అంతా యిదే విధంగా మిల్లర్సు, వాప్యారస్థులను సమావేశపరచి 5ని nP ల కంటే ఎక్కువగా అమ్మడానికి వీలులేదని ఏర్పాటు చేశాము హైదరాబాదులో మాత్రం 60 nP లకు ఒక కె జి ప్రకారం అమ్మేట్లుగా వర్తకులు అందరూ ఒప్పుకున్నారు నిన్న కొత్తూరు సీతయ్యగుప్తగారుకూడా మాట్లాడారు వారుకూడా హామీ యిచ్చారు మేము లాభాలు ఆశించడం లేదు, క్వింటాలుకు రూపాయో, అర్ధరూపాయో దొరికితే చాలని అన్నారు నాకు చాలా సంతోషం సివిల్ సప్లయ్స్ ఉద్యోగులు వారు అందరూకలిసి నిజామాబాదుకు పోయి అక్కడి మిల్లర్సు, వ్యాపారస్థులను

ఎలెక్టరు చేత సమావేశపరిచి ఈ నిర్ణయానికి వచ్చాము అక్కడినుండి అక్కడికి రావడానికి రవాణా ఖర్చులు ఎంతయి కాబట్టి అక్కడ, హైదరాబాద్‌లో 60 nP లకు అమ్మడానికి నిర్ణయానికొచ్చారు అవిధంగా అమ్మడానికి అంతా ఒక నిర్ణయానికొచ్చారని తెలుపడానికి నేను సంతోషిస్తున్నాను

మిస్టర్ స్పెషల్ స్పీకర్ Sufficient stock లేనట్లుగా నేను paper లో చూశాను

శ్రీ ఎ బలరామిరెడ్డి అది నిజమే అంటున్నారు కొల్లూరు సీతయ్యగుప్త గారు, సివిల్ సప్లయ్స్ డైరెక్టర్‌ను, యితరపెద్దలను ఎలెక్టరు అక్కడ నిజామాబాదును సందర్శించాము అక్కడ వారు నిర్ణయానికి వచ్చారు ఇంతమీదట సరుకు యిక్కడికి రావడానికి ఎమోషన్ అభ్యంతరం వుండదని నేను ఆశిస్తున్నాను మెదక్, వరంగల్లు, ఖమ్మంనగర్ మీ తా జిల్లాలలోకూడా మన సివిల్ సప్లయ్స్ ఉద్యోగులు అక్కడవుండే టోకు వ్యాపారస్థులతో కలిసి తగు ఏర్పాట్లు చేయవలసిందిగా అనుకుంటున్నాం రెండు మూడు రోజులలో అప్పటికిండా ఆవిధంగా చేస్తాం హైదరాబాదు పట్టణంలో ఈ కొరతలేకుండాచేసే బాధ్యత ప్రభుత్వంపై వున్నది, తప్పకుండా చేస్తామని వాగ్దానం యిస్తున్నాను.

అయితే మిల్లర్సు యూ రియంలో ప్రభుత్వంలో సంబంధిస్తారా అనే విషయమున్నది ఆ రకమైన సందేహం వుండవలసిన అవసరం లేదు దానికి నేను ఒకటి మనవిచేస్తాను ప్రభుత్వంవద్ద చట్టాలు లేవుపోలేదు నేను యింతకుముందు చెప్పినట్లుగా ఎక్కువగా అమ్మినట్లయితే ప్రభుత్వం సహించం ప్రాసిక్యూట్ చేస్తాం ఆ ప్రకారంగా మార్కెట్‌ను కంట్రోల్ చేయడానికి తప్పకుండా ప్రయత్నిస్తామని ఇదివరకే యిచ్చాను ఈ ప్రయత్నమైన పార్లమెంటులో కేంద్ర ఎడ్రిగారు కొన్ని సూచనలు చేశారు ఆ సందర్భంలో తమను ప్రొక్యూర్‌మెంటు విషయంలో రైతులు యూనిట్ ప్రభుత్వం యిచ్చే ధర స్వల్పమనే ఫిర్యాదు మనకు తరుచు కేంద్రప్రభుత్వముతో పదేపదే ఈ procurement prices చాలా uneconomic, unrealistic, cost of living కు సంబంధం లేకుండా ఉన్నాయి, enhance చేయకపోతే లాభంలేదు, లేకపోతే paddy production పూర్తిగా ఎడిపోయే ప్రమాదమున్నదని చెప్పాము వారు దేశంలోని పరిస్థితులను గమనించారు తప్పకుండా యీ prices ను enhance చేస్తామని ప్రకటించడం సంతోషదాయకమైన విషయము Consumer కు కూడా maxi-

mum price నిర్ణయిస్తామన్నారు దానిని తప్పకుండా ప్రభుత్వం అమలుజరుపు తుంది ఇంతకంటే ఎక్కువగా ధరలవిషయం నేనివ్వడు చెప్పనక్కరలేదు కాని, వారు యింకోవిషయం చెప్పారు ఆహారకొరతను తీర్చడానికి చేస్తున్న కార్య క్రమాలనుగూర్చి అడిగారు దానినిగూర్చి నేను ప్రత్యేకంగా సమాధానం చెప్ప వలసిన అవసరం లేదు వివరంగా ముఖ్యమంత్రిగారే చెప్పారు అంతకంటే ఎక్కువగా నేను చెప్పనక్కరలేదు నేను యింతకుముందు చెప్పినట్లుగా, ఆహా రోత్పత్తి విషయంలో మనమనుకున్న targets reach కావడానికి ఏ లోటు వుండదని, అందుకు అవసరమైన చర్యలు ప్రభుత్వం తీసుకుంటుందని మరొకసారి మనవిజేస్తున్నాను లాండ్ అక్విజిషన్, ఇరిగేన్స్ బిల్లు, అమలుజరపడం ఆలస్యం కావడంవల్ల ఆహారోత్పత్తి దెబ్బతింటుందనే విషయం చెప్పారు దానికి నేను సమాధానం చెప్పడంజరిగింది రెవిన్యూ మంత్రిగారుకూడా తమ సమాధానంలో చెబుతారని ఆశిస్తున్నాను

అదేవిధంగా బంజరు లాండ్స్ 44 లక్షల ఎకరాలని, వాటిని పంచక పోవడంవల్ల అధికోత్పత్తి కుంటుపడుతున్నదని అన్నారు దానికి నిన్న ముఖ్య మంత్రిగారు చెప్పారు అంతభూమి ఎక్కడా లేదు సుమారు 10, 11 లక్షల ఎకరాలు వుంటుందని వారు చెప్పారు ఇంకా 44 లక్షలు, 44 లక్షలు అని ఒక incorrect figure repeat చేస్తే నమ్ముతారని, అది సరియైనది కాదని మనవి జేస్తున్నాను

Cooperating credit facility పెంచవలసిన అవసరమున్నదని చెప్పారు వారితో నేను ఏకీభవిస్తాను అయితే, Cooperating credit కార్య క్రమం ఎంతముందుకు పోతున్నదో గ్రహిస్తే వారు బహుశా యిటువంటి విమర్శ చేసివుండరని నేను అభిప్రాయపడుతున్నాను 1962-63వ సంవత్సరంలో మనం 18 74 కోట్ల రూపాయలు short and medium term credit క్రింద రైతులకు అందజేశాము. Long term క్రింద 8.36 కోట్లు అందజేశాము. 63-64 వచ్చేవ్వటికి 28 కోట్లవరకు short and medium term loans ఇవ్వగలు డానికి అవకాశాలు కలిగించి, అదేవిధంగా 4.8 కోట్లవరకు long term loans ఇవ్వ డానికి అవకాశాలు కలిగించి, 64-65 వచ్చేవ్వటికి short and medium term loans 31 కోట్లవరకు అదేవిధంగా long term loans 6.60 కోట్లవరకు చేయడానికి లవో ప్రభుత్వం ఏర్పరుచుకు చేసుకున్నది. దీనిని శీఘ్రగతిని అమలుజరిపించడానికి

అయితే రిజర్వు బ్యాంకువారు ఒక ఆక్షేపణ తెలిపారు మన రాష్ట్రంలో వుండే కో-ఆపరేటివ్ సంస్థలయొక్క ఆర్థిక పరిస్థితి చక్కగా లేనందువల్ల, నిర్దుష్టంగా లేనందువల్ల మేము యిచ్చేందుకు అవకాశం లేకపోతున్నది వారు సొమ్ముపెంచుకుంటే మేము యింకా ఎక్కువగా యివ్వడానికి అవకాశముంటుంది అనిచెప్పడం జరిగింది ఆ విషయమైకూడా ప్రభుత్వం యీమధ్య కొన్ని నిర్ణయాలు తీసుకున్నది ఒక phased programme ప్రకారం అవి అమలుజరుగుతాయి ఆవిధమైన ప్రయత్నం ప్రభుత్వం తప్పకుండా చేస్తుందని మనవిజేస్తున్నాను

ఇంకొక విమర్శ వచ్చింది కో-ఆపరేటివ్ క్రెడిట్ కో-ఆపరేటివ్ సంస్థలలో సభ్యులుగా వుండే 40 మందికే లభిస్తున్నది మిగతా 60 మంది ప్రజలు, వ్యవసాయదారులు సభ్యులుగా లేరు వారి మాట ఏమిటి అనే మాదిరిగా విమర్శలు వచ్చాయి వారిని తృప్తిపరచడానికి, ఉత్పత్తిలో తోడ్పడడానికి సకాలంలో చేలకు ఎరువులు వేసుకోడానికి వీలుగా రానున్న సంవత్సరం 5 కోట్ల రూపాయలను—ఒక వ్యక్తికి తక్కువీ రుణం క్రింద ఎరువులకు 250 రు లు అప్పుగా యివ్వడానికి ఏర్పాటు చేశాము దీనిని గురించి పత్రికలలో వచ్చింది మనందరకూ తెలుసు జి ఓ లు శీఘ్రంగా యిస్యూ చేయడానికి ప్రయత్నం చేస్తున్నాము అంతేగాదు, రుణాలిచ్చే ప్రొసీజరు కూడ సింప్లిపై చేస్తున్నాము సకాలంలో రుణాలు దొరికి, ఎరువులు ఉపయోగించడానికి వీలుగా ఉండేటట్లు చేయాలనే దృక్పథంతో ముందుకు పోతున్నాము రైతులకు రానున్న సంవత్సరంలో యిప్పుడూ మనం యిచ్చే ఇంటెన్సివ్ మెన్యూరింగ్ స్కీము క్రింద ఇచ్చే లోన్సు, పాకేజి స్కీము క్రింద యిచ్చే లోన్సుతో పాటు అగ్రికల్చరు సెక్టారులో క్రెడిట్ ఇంక్రీజు అవుతుంది 5 కోట్ల రూపాయలు అదనంగా ఎరువులకు గాను రుణాలుగా యివ్వడంవల్ల మెరుగు పరిస్థితి ఏర్పడుతోంది అధికాహారోత్పత్తికి యిది దోహదం చేస్తుందని ఆశిస్తున్నాను రామచంద్రారెడ్డిగారు అగ్రికల్చరుకు కావలసినంత సిమెంటు దొరకడంలేదని చెప్పారు నేను దానితో ఏకీభవించడం లేదు బిల్డింగు కట్టుకోడానికి సిమెంటు కొరత ఉండవచ్చుగాని కేంద్రప్రభుత్వం వారు మనకిచ్చే కోటాలో పెచ్చుభాగం—ఫస్ట్ ప్రిఫరెన్సు అగ్రికల్చరల్ ప్రొడక్షనుకు యివ్వాలని చెప్పారు డైరెక్టర్ ఆఫ్ అగ్రికల్చర్ నుంచి గాని, ఇతర ఏ ఉద్యోగస్థుల ద్వారా గాని వ్యవసాయానికి సంబంధించిన వాటికి సిమెంటు లేదనే కంప్లయింటు మాకు రాలేదు అటువంటి చిక్కులు ఉన్నట్లయితే తప్పక పరిస్తామని మనవి చేస్తున్నాను రేకు షీట్స్ చాల లోటుగా వున్నాయన్నారు

నిజమే కాని ఏడెనిమిది వేల టన్నుల రేకులు ప్రతి సంవత్సరం కూడ కావాలని కేంద్రప్రభుత్వానికి వ్రాస్తున్నాము కాని ఎమర్జెన్సీ వచ్చిన తరువాత దేశంలో ఉత్పత్తి అయిన రేకులను డిఫెన్సు పర్పసెస్‌కు ఉపయోగించడం వల్ల ఆ ఇబ్బంది ఉంది వీలున్నంతవరకు సప్లయిచేస్తామని చెప్పారు హెచ్చుగా అగ్రికల్చరల్ పర్పసెస్‌కు—పొగాకు బ్యారెన్స్‌కు మున్నగువాటికి యివ్వడానికి ప్రయత్నం చేస్తున్నాము గుంటూరు, పశ్చిమగోదావరి జిల్లాలలో కొంతవరకు యిచ్చామని మనవి చేస్తున్నాను అయితే, రైతులకు చాలినంత యిచ్చారా అంటే కొన్ని చిక్కులున్నాయని చెప్పాను ఇప్పుడు సాధ్యం కాదేమోనని వినయపూర్వకంగా మనవిచేస్తున్నాను గోపిడి గంగారెడ్డిగారు నిర్మల్ సీడ్ ఫారము నుంచి విత్తనాలు తెచ్చి పొలంలో వేస్తే అవి జర్మినేట్ కాలేదు— మొలవలేదు అన్నారు అది బడ్జటు సెషనులో, వారి ఉపన్యాసములో చెప్పవలసిన అవసరంలేదు అటువంటి పొరపాటు ఎక్కడైనా జరిగితే అందుకు బాధ్యులైన ఉద్యోగస్థులను శిక్షించడానికి ప్రభుత్వం ఏమాత్రం కూడ వెనుదీయదు అటువంటి విత్తనాలు రైతులకిచ్చి నష్టపెట్టడంకంటే పొరపాటైన కార్యక్రమం ఏమీ లేదని నా అభిప్రాయం వారు అప్పుడే నా దృష్టికి తెచ్చిఉంటే ఆ ఉద్యోగిపైన కర్తవ్యచర్య తీసుకోడానికి వీలుండేది యీపాటికి పరిష్కారం అయిఉండేది డైరెక్టుగా సీడ్‌ఫారమ్స్‌నుంచి రైతులకు విత్తనాలు సప్లయిచేయడంలేదు విత్తనాల ఉత్పత్తి కార్యక్రమాలు ఆ విధంగా చేసుకుంటూ పోతున్నాము రిసెర్చి స్టేషన్సు ఉన్నాయి అక్కడ నూక్లియస్ సీడ్ ఉత్పత్తి చేస్తున్నాము స్టేటు సీడ్ ఫారమ్సులో ఫౌండేషన్ సీడ్ ఉత్పత్తి చేస్తున్నాము రైతుల పొలాల్లో అయితే సకాలంలో సస్య రక్షణకు కావలసిన పనులలో అశ్రద్ధ అయితే విత్తనాలు మంచివి కాకుండా పోతాయని, ఫౌండేషను సీడ్ ప్రభుత్వ ఫారమ్సులో ఆ యా కాలాలలో కావలసిన పనులు చేసి మంచివిధంగా ఉత్పత్తి చేయడానికి ప్రయత్నం చేస్తున్నాము కాబట్టి — అది రైతు పొలాల్లో చేయడంలేదు అక్కడనుంచి వచ్చిన విత్తనాలు రిజిష్టర్డ్ గ్రోయర్స్ మల్టిప్లై చేయడానికి ప్రయత్నం చేస్తున్నారు దానికి ఒక స్కీము ఉంది ఒక ఎకరానికి - అందులో వుండే చెడు గింజలను తీసేయడానికి సబ్సిడీ యిస్తున్నాము పండించిన విత్తనానికి మార్కెటు ధరకంటె పది పర్సంటు ఎక్కువగా సబ్సిడీ యిస్తున్నాము ఒక బస్తాకు అర్ధరూపాయి చొప్పున రవాణా ఖర్చులకు సబ్సిడీ యిస్తున్నాము దానికి కావలసిన గదికి లివ వంతు ధర సబ్సిడీ యిస్తున్నాము ప్రతి సంవత్సరం యీ విత్తనాల ఉత్పత్తికి ఎనిమిదిన్నర లక్షల రూపాయలు ప్రభుత్వానికి ఖర్చు అవుతోంది అనేక కంప్లయింట్స్ వస్తున్నాయి

రిజిష్టర్డు గ్రోయర్స్ ప్రభుత్వ ఫారమ్సులో— కావలసిన చర్యలు తీసుకోవడం లేదు, అందువల్ల సరైన విత్తనాలు ఉత్పత్తి కావడంలేదు రైతులు తీసుకువెళ్ళి వేస్తే మొలవడంలేదు అని కంప్లయింట్స్ వస్తున్నాయి అందువల్ల అందులో కొంతవరకు మార్పుచేసి స్టేటు సీడ్ ఫారమ్సులో ఉత్పత్తిచేసిన విత్తనాలు అగ్రికల్చరిస్టుకు – యీ ఫౌండేషను సీడ్ ఎకరానికి, అర్ధ ఎకరానికి, పాతిక ఎకరానికి – వారి అవసరాన్ని బట్టి యిస్తే కావలసిన విత్తనాలు అతనే ఉత్పత్తి చేసుకోవడానికి వీలుంటుందని ఆ ప్రకారం ముందుకు పోతున్నాము స్టేటు సీడ్ ఫారమ్సులో లాస్ వస్తున్నది అద్దె భూములపై వ్యవసాయం చేస్తున్నారు సరైన సిబ్బంది లేదు ప్రభుత్వం నష్టపడుతోంది అని చెప్పారు 60-61 వ సంవత్సరంలో మన రాష్ట్రంలో 441 సీడ్ ఫారమ్సు వున్నాయి

అప్పుడు కేంద్రప్రభుత్వం ఆదేశించిన విధంగా ప్రతి బ్లాకులో సీడ్ ఫారము వుండాలనే కార్యక్రమంతో 441 ఫారమ్సు పెట్టాము వాటివల్ల ప్రభుత్వానికి పెచ్చుగా నష్టం వచ్చినట్లు లెక్కలవల్ల తేలింది లీజు ఫారమ్సులోని సీడ్ ఫారమ్సు అన్నీ తీసేసినాము ఇప్పుడు రాష్ట్రప్రభుత్వం దగ్గర 67 సీడ్ ఫారమ్సు మాత్రమే ఉన్నాయి ఒక్కొక్కటి వంద ఎకరాల నుంచి, 200, 300, వేయి ఎకరాల వరకు వున్న సీడ్ ఫారమ్సులో కృషి చేస్తున్నాము 60-61 లో సీడ్ ఫారమ్సు గురించి 28 లక్షల 27 వేల 50 రూపాయలు ఖర్చుచేశాము ఇందులో లాండ్ రిక్లమేషను ఖర్చు కూడ కొంత వుంది ఈ సంవత్సరం 11 లక్షల 40 వేల రూపాయల ప్రోడ్యూస్ మాత్రమే తీసుకోగలిగినాము అందువల్ల సుమారు పది, పధ్నాలుగు లక్షల రూపాయల నష్టం వచ్చింది 62-63 సంవత్స రానికి చిన్న సీడ్ ఫారములు తీసేసి పెద్దవి పెట్టుకోవడం వల్ల నష్టం లేకుండా చేసుకొనే అవకాశం కలిగింది 63-64 వ సంవత్సరం వచ్చేటప్పటికి యావత్తు ఖర్చులు వ్యవసాయ ఖర్చులు కాకుండా సస్యరక్షణ క్రింద సిబ్బంది ఖర్చులు, ఎస్టాబ్లిష్‌మెంటు ఖర్చులు కాకుండా అన్నీ చేరి 67 సీడ్ ఫారమ్సు క్రింద 12 లక్షల రూపాయలు మాత్రం ఖర్చు చేశాము దీనివల్ల 12 లక్షల కంటే ఎక్కు వగా ప్రొడ్యూస్ రావచ్చు అనుకుంటే యీ సంవత్సరం సీడ్ ఫారమ్సు లాభ సాటిగా కూడ వచ్చే వీలుందని మనవిచేస్తున్నాను ఇకముందు సంవత్సరం కూడ యీ సీడ్ ఫారమ్సు మంచి సీడ్స్ ఉత్పత్తి చేయడమే కాకుండా దేశంలో కావలసిన ఫౌండేషను సీడ్ ఉత్పత్తిచేసి రైతులందరికీ వారికి కావలసిన సీడ్ ఉత్పత్తిచేసుకోడానికి అవకాశం కలుగజేయడం – డైరెక్టుగా ఆదాయం సంపా దించే పరిస్థితి కూడ వస్తుందని చెప్పడానికి సంతోషిస్తున్నాను

Seeds విషయం గురించి ఎక్కువగా చెప్పనవసరం లేదని నేను అనుకుంటున్నాను మరొకటి చెప్పారు అక్కడ జరిగే కార్యక్రమం ఆలస్యంగా జరుగుతోందని seed farms లోని మానేజరు ఏ కార్యక్రమం చేయాలన్నా డైరెక్టరు నుంచి ఉత్తరువులురావాలని అందువల్ల సకాలంలో పైరు నాటలేకపోతున్నారు, సకాలంలో కలుపు తీయలేకపోతున్నారు, harvest చేయలేకపోతున్నారు, అందువల్ల పెచ్చు నష్టం అవుతోందని గంగారెడ్డిగారు చెప్పారు ఈ విషయంలో seed farm managers కు సంపూర్ణమైన అధికారాలు ఇచ్చాము, అక్కడ వుండే డిస్ట్రిక్టు అగ్రికల్చర్ ఆఫీసరు watch చేస్తూంటాడు ఆర్థిక ఇబ్బందుల వల్ల ప్రభుత్వంనుంచి ఉత్తర్వులు లేని లోపంవల్ల ప్రొడక్షన్ తగ్గిపోవడంలేదని దాని వల్ల ఇబ్బంది లేదని మీ ద్వారా మనవిచేస్తున్నాను మరొక్క విషయం చెప్పారు Cotton ఉత్పత్తి గురించి చెబుతూ ముధోల్ తాలూకాలో rainfall ఎక్కువైనదని అక్కడ గౌరనార అనే cotton వేస్తున్నారు, అది rainfall ఎక్కువ కావడంవల్ల cotton చెడిపోయి ఉత్పత్తి చాలావరకు తగ్గిపోయి రైతులకు నష్టం కలిగే పరిస్థితులు వచ్చాయని చెప్పారు అది నిజమే అక్కడ rainfall పెచ్చు అయినమాట వాస్తవం దానివల్లనే ఈ cotton దెబ్బ తిన్నది దానికై ఇతర గౌరానా varieties ఉత్పత్తి చేసి evolve చేసారు, trials లో వున్నాయి Trials పూర్తిఅయిన తరువాత release చేయడానికి ప్రయత్నం చేస్తాము ఈ విషయంలో ప్రభుత్వం కృషి చేస్తోందని మనవి చేస్తున్నాను Cotton ఉత్పత్తిలో మనం ముందుకు పోతున్నాము మీకు తెలుసు పత్రికలలో చూచేఉంటారు పంజాబునుంచి ఒక క్రొత్త వెరైటీ P 216 F అని తెచ్చి 1962-63 లో demonstrations plots గా రెండు మూడు వందల ఎకరాలలో కోస్తా జిల్లాల్లో వేసాము మొదటి వరిపంట అయిన తరువాత డిసెంబరు, జనవరి మాసాలలో దీనిని వేస్తారు పోయిన సంవత్సరం సుమారు ఏడెనిమిది వేల ఎకరాల వరకు పెరిగింది ఈ సంవత్సరం 22 వేల ఎకరాలలో రెండు జిల్లాలలో ఉత్పత్తి అయి రైతులకు అయిదారు వందల రూపాయలు ఖర్చులు పోగా లాభం కలిగే అవకాశం ఏర్పడినది పై సంవత్సరంలో 30, 40 వేల ఎకరాలకు పెంచే అవకాశం ఏర్పడింది అందువల్ల మన cotton ఉత్పత్తి పెరిగే అవకాశం ఉందని మనవిచేస్తున్నాను సి ఐ ఎండు కాటన్ అని ఉన్నది ఇది long staple cotton చాలా విలువైనది దానిని కూడా ఎమ్మిగనూరు ఫారమ్‌లో సుమారు 50 ఎకరాలలో వేసాము రైతులు కూడా వేసారు ఎకరానికి 2500 lbs ఉత్పత్తి లభించింది ఎకరానికి మూడువేల రూపాయల

ఆదాయం వచ్చే అవకాశం ఏర్పడింది ఖర్చుల క్రింద అయిదారు వందలు ప్యాసయినా రెండు వేలు వరకు ఎకరానికి మిగిలే విధంగా దాని టెక్నిక్‌ను అగ్రికల్చర్ డిపార్టుమెంటువారు evolve చేసారు రానున్న సంవత్సరాలలో విస్తారంగా అన్ని ప్రాంతాలలోను ఈ cotton ఉత్పత్తి చేయాలని ప్రయత్నం చేస్తున్నాము అది జయప్రదం అవుతుందని ఆశిస్తున్నాను జి గంగారెడ్డిగారు మరొక విషయం చెప్పారు రైతు అయోమయ పరిస్థితిలో ఉన్నాడు ఈనాడు, ఏ పైరు వేసుకోవాలో అర్థంకాని పరిస్థితిలో ఉన్నాడు, అగ్రికల్చరు డిపార్టుమెంటు వారికి కావలసిన సలహాలు ఇవ్వడంలేదని విమర్శ చేసారు Soil testing laboratories అక్కడక్కడ పెట్టలేదని వారి అభిప్రాయం అనుకుంటాను రాజేంద్రనగర్‌లోను, బాపట్లలోను soil testing laboratories ఉన్నాయి రాజమండ్రిలో tobacco institute వారిది ఒకటి ఉంది వెస్టు గోదావరిలో భవనాలు పూర్తిఅయినాయి, 1964-65 లో soil testing laboratory ప్రారంభించడానికి ప్రయత్నం చేస్తున్నాము కేంద్ర ప్రభుత్వం ఆధ్వర్యం క్రింద విజ్ఞానమందిరాలని మూడు మనరాష్ట్రంలో ఉన్నాయి 1-4-64 నుంచి వాటిని కూడా అగ్రికల్చరు డిపార్టుమెంటు తీసుకుని soil testing laboratories క్రింద మార్చడానికి ప్రయత్నం చేస్తున్నాము అక్కడ కొంత equipment ఇప్పుడే ఉంది ఇంకా కావలసిన equipment ఇతర దేశాలనుంచి దిగుమతి చేసుకోవలసిన అవసరం ఉంది వాటిని full fledged laboratories క్రింద మార్చడానికి ప్రయత్నం చేస్తున్నామని మనవిచేస్తున్నాను రాజగోపాల నాయుడుగారు మాట్లాడారు మొదట బెల్లంలో ఆరంభించారు బెల్లంధర చాలా పడిపోయిందని రైతులు చాలా ప్రమాదపరిస్థితిలో ఉన్నారని చెప్పారు వారే 1962-63, 1963-64 సంవత్సరములలో బెల్లంధరలు ఏప్రకారంగా ఉన్నాయో బేరీజు చూస్తే బహుశా ఆ విమర్శ వారు చేసిఉండరని అనుకుంటున్నాను 1962-63 ఫిబ్రవరి 1 నాడు అనకాపల్లిలో సెకండు సార్టు బెల్లం రు 23 లు ధర ఉన్నది 1963 ఫిబ్రవరి 1 నాడు రు 54 80 న పై వరకు పెరిగింది 1964 ఫిబ్రవరి 1 నాటికి రు 59 50 న పై వరకు వచ్చింది మార్చినాటికి రు 62 లకు వచ్చింది ఏమి ఇందులో ప్రమాదం జరిగింది ? పోయిన సంవత్సరం అనేక పరిస్థితులవల్ల ఇతర రాష్ట్రాలలో ఎక్కువ బెల్లానికి డిమాండు ఏర్పడినందువల్ల season అయిపోయిన తరువాత క్వింటాల్ బెల్లం రు 100, 130 ల వరకు పోయినమాట వాస్తవం, ఆకాశానికి పోయింది ప్రభుత్వం యీరోజున కూడా ఆధరనేల పాల నడం ఏమి న్యాయమో అర్థం కావడంలేదు ధరలు సాధారణ పరిస్థితులలో

ఉండాలంటే నాకు ఆశేషణ లేదు అనకాపల్లిలో సెకండు నార్టు రు 52 లకు దొరుకుతూంటే చిత్తూరులో రు 68 లు ఉంది హిందూపూరులో రు 80 లు ఉంది సెకండు సార్టు బెల్లం క్వింటాల్ ఈ లెక్కలనుబట్టి చూస్తే చెరుకు ఉత్పత్తి దారుడు తన చెరుకును ఫాక్టరీకి ఇస్తే రు 50, 54 లు కంటే దొరకడం లేదు, ఈ ధరనుబట్టి చూస్తే రు 60 ల వరకు టన్నుకు దొరికేటట్లున్నది Cost of production figures అన్నీ నావద్ద ఉన్నాయి అవి చెప్పి విసిగించదలచలేదు ఏమి ప్రమాదం వచ్చిందని అడుగుతున్నాను కంట్రోలుపెట్టినమాట వాస్తవమే చక్కెర ప్రొడక్షన్ ఎక్కువ చేయాలని ఉద్దేశంతోనే కంట్రోలు పెట్టారు నేను సంతోషంగా చెప్పగలను 1962-63వ సంవత్సరంలో మన ఫ్యాక్టరీ లన్నిటిలో 170 వేల టన్నుల చక్కెరను మాత్రమే ఉత్పత్తి చేసుకోగలిగాము ఈ సంవత్సరం—1963-64 సంవత్సరంలో ఫిబ్రవరి ఆఖరుకు 182 వేల టన్నులు ఇప్పటికే ఉత్పత్తిఅయినాయి ఈ సీజన్ ఆఖరునకు 232 వేల టన్నులవరకు ఉత్పత్తి చేయడానికి వీలవుతుందని మనవిచేస్తున్నాను చక్కెర ఉత్పత్తిచేయడానికే ఆలోచన చేస్తున్నాము గౌరవ సభ్యులు విమర్శ చేసారు ప్రభుత్వం ఫాక్టరీలను తీసుకు పోయి cane లేని ప్రాంతంలో పెడుతున్నారనేవిమర్శ చేసారు మనరాష్ట్రంలో పాలకొల్లు ఫాక్టరీలో ఆ పరిస్థితి ఏర్పడిందని చెప్పడానికి విచారిస్తున్నాను ప్రభుత్వం అక్కడకూడా చర్య తీసుకొని రానున్న సంవత్సరంలో అదికూడా maximum production క్రింద రావడానికి ప్రభుత్వం చర్య తీసుకుంటున్నారు ఆవిధంగా జరుగదని ఆశిస్తున్నాను చెరుకులేని ప్రాంతాలలో చక్కెర ఫాక్టరీలను పెట్టి ప్రభుత్వం డబ్బు దుర్వినియోగ పరచాలనే ఉద్దేశంలేదు మన రాష్ట్రంలోని ఏడెనిమిది ఫాక్టరీలు చాలా బాగా పనిచేస్తున్నాయి అనుకున్న దానికంటే ఎక్కువ ఉత్పత్తి చేస్తున్నాయి అటువంటి ప్రమాదం ఏమీలేదని మనవిచేస్తున్నాను చెరుకు ఉత్పత్తిదారులకు న్యాయమైన ధర ఫాక్టరీలు ఇవ్వడం లేదనే విమర్శకూడా చేసారు ఫాక్టరీవారు ఇవ్వలేదని food debate లో మాట్లాడడం కంటే నా దృష్టికితెస్తే అప్పుడే సరిదిద్ది ఉండేవాణ్ణి, అది చాలా గొప్పనేరం చెరుకును ఫాక్టరీకి ఇచ్చిన ఇన్నిరోజులలోపల ధర ఇవ్వాలనే చట్టం ఉంది ఏ ఫాక్టరీవారు escape అవడానికిలేదు Escape అయితే ప్రాసిక్యూట్ చేయడానికికూడా ప్రభుత్వానికి అధికారం ఉంది గత సంవత్సరం ఎక్కడా ఇటువంటి arrears లేవని, ఒకటిరెండుచోట్ల ఉంటే డబ్బు వసూలుచేసి ఇచ్చామని మనవిచేస్తున్నాను బెల్లం ధరవల్ల తారుమారు అయిపోలేదు రు 120

180లు ధరలేదంటే నేను ఒప్పు కుంటాను ఆధరే ఉండాలని రాజగోపాలనాయుడు గారు చెప్పినా ఖరీదులు ఒప్పుకోరు రైతుకు అప్పులకారణంచేత వెల్లం season లోనే అమ్మేస్తున్నారనికూడా చెప్పారు

శ్రీ పి రాజగోపాలనాయుడు ఒక Personal explanation, Sir వారు ఒకదానికి ఒకటి ముడిపెడుతున్నారు ఒక విమర్శ వచ్చింది ధాన్యం అమ్మేస్తున్నారు అందువల్ల వారికి Staying capacity లేదని మిల్లర్లు ఎక్కువగా లాభం సంపాదిస్తున్నారని వారు చెబితే దానికి నేను ఏమి చెప్పానంటే రైతులు నిజమే ధాన్యం అమ్మేస్తున్నారు వారికి staying capacity వచ్చేటట్లుగా credit facilities యిస్తే సక్రమమైన ధరలకు అమ్ముకొనడానికి వీలుంటుంది అప్పుడు మిల్లర్లు exploit చేయవలసిన అవసరంలేదని చెప్పాను వెల్లానికి ధాన్యానికీ ఎంతభేదం ఉందో మీరేచూడండి

శ్రీ ఎ బలరామిరెడ్డి నేను చెప్పిందికూడా అదే, అధ్యక్షా వారు చెప్పింది అర్థంమైనది దానితో నాకు భేదాభిప్రాయం లేదు రైతుకి ఎక్కువగా అప్పుయిచ్చి పంటకాలంలో సరుకు నిలువచేసుకోడానికి ware-houses ఎక్కువ చేయాలి అప్పు ఎక్కువయివ్వాలి, దానివల్ల మార్కెట్టుధర పెరిగినప్పుడు అమ్ముకొనడానికి వీలవుతుందని వారు చెప్పారు కొత్తూరి సీతయ్యగుప్తగారు ware houses ను remove చేయాలనీ దానివల్లనే ధరలు పెరుగుతున్నాయనీ consumer కి యిబ్బంది పెరుగుతున్నదనీ ఆయన చెబుతున్నారు ఏమిచేయాలో నాకు అర్థం కాలేదు పంటకాలంలో రైతుకి న్యాయమైన ధర రావడంలేదనే ఉద్దేశ్యంతో ware houses ను encourage చేస్తున్నాము మన రాష్ట్రంలో విస్తారంగా పెరిగిపోతున్నాయి ఇలా మూడునాలుగు సంవత్సరాలలో అనేక కేంద్రాలలో పెట్టినాము 64-65 సంవత్సరాలలో ఇంకా కొన్ని కేంద్రాలలో విస్తృతం చేయాలని ఆశిస్తున్నాము అందువల్లరైతులు ఎక్కువగా పంటకాలంలో వెల్లంగాని, ధాన్యంగాని నిలువ చేసుకొని మార్కెట్టుధరకి అమ్ముకుని నాలుగు రూపాయలు ఎక్కువగా సంపాదించుకొనే అవకాశంవస్తుందని అనుకుంటున్నాను అంతేకాకుండా రామచంద్రారెడ్డి గారు ఇంకో విమర్శచేశారు

శ్రీ కె శీతయ్య గుప్త (బేగంబజార్) నేను ఆవిధముగా చెప్పలేదు ధరలు ఎక్కువవుతున్నాయని ఎక్కడంచూసినా గోలవుతోంది లక్షలస్థాలు ware houses లో ఉన్నాయి వాటిని release చేస్తే బాగుంటుందని అన్నాను గాని ware houses యివ్వవద్దని నా అభిప్రాయం కాదు నేను ఆ భావంతో అన లేదు.

శ్రీ ఎ బలరామిరెడ్డి భావం ఎటయినా వారిన్నది అదే

శ్రీ కె సీతయ్యగుప్త భావం ఏదయినా అంటే చాలా difference అవుతుంది వ్యవసాయదారుకు harvest season లో నిలువచేయడానికి అభ్యంతరం లేదు ధరలు ఎక్కువైనవి కాబట్టి సరుకు release చేయాలని ప్రభుత్వానికి మనవిచేస్తున్నాను మార్కెట్టు ధర రైతుకు రావాలనే చెబుతున్నాను

శ్రీ ఎ బలరామిరెడ్డి అది రైటే, అధ్యక్షా అయితే దీనిలో ఇంకొంటి ఉండా ఉంది రైతుకి సౌకర్యాలు కలుగజేయడంలో చిక్కు ఏమీలేదు కాని ఆ సౌకర్యాలను రైతు ఎనియోగించుకోవడం లేదు వ్యాపారస్థులు వెల బస్తాలు తీసుకువచ్చి బ్యాంకులద్వారా 75% లాభం వస్తుంది వ్యాపారస్థులకు యివ్వకుండా కేవలం రైతులకే పరిమితం చేసినప్పుడు రైతుకి దానివల్ల రక్షణ కలుగుతుందని నా అభిప్రాయం వారి ఆదాయం ఎక్కువగా పెరిగే అవకాశం కలుగుతుందని నా అభిప్రాయం మీరు చెప్పిన Views వారు చెప్పిన Views దృష్టిలో పెట్టుకొని న్యాయంగా నిర్ణయించడానికి ప్రయత్నం చేస్తాము

Sri V Srikrishna (Mangalagiri) They represent two conflicting interests How can the hon Minister reconcile then ?

శ్రీ ఎ బలరామిరెడ్డి Hon Member represents another interest Sir నాకు తెలుసును చాలా interests ఉన్నాయి ధరల విషయంలో అందరికీ వీలుగా సమాధానం చెప్పడం చాలా కష్టం, అధ్యక్షా

శ్రీ టి వి యస్ చలపతిరావు ధరలు తగ్గాయని ఆందోళన చేస్తే ధరలు పెరగడానికి రైతుకి దోహదం చేయాలంటే ఊరికే lip sympathy కి ధరలు పెరిగాయని చెప్పడమా లేక యథార్థంగా ఎగ్గించాలని ప్రయత్నం చేయడమా, మంత్రిగారు తెలపిస్తారా ?

శ్రీ ఎ బలరామిరెడ్డి నేను ఇదివరకే చెప్పాను ఈ విషయంలో lip sympathy ఏమీలేదు రైతుకి యిచ్చే ధర అన్యాయమైన ధర ప్రొక్యూరు మెంటు ధర న్యాయమైన ధర కాదు Cost of production కి సంబంధం లేదు Unrealistic price అని యిదివరకు చెప్పాను కేంద్రప్రభుత్వం దృష్టికి తెస్తున్నాము Uneconomic price ను revise చేయకపోతే agriculture production తగ్గే ప్రమాదం ఉందని వారిదృష్టికి తీసుకువచ్చాను పెంచు

తారు, పెంచే విషయంలో సందేహం లేదు Lip sympathy అనుకుంటే పొర పాటని మనవి చేస్తున్నాను బుల్‌డోజర్సు రోడ్లమీద నిలచిపోయాయి దానివల్ల ప్రభుత్వానికి చాల నష్టం వస్తోంది రైతులకు బుల్‌డోజర్సు దొరకలేదని చెప్పారు కొంతవరకు నిజమే ఎందువల్లనంటే మన దేశంలో తయారు చేయ నము లేదు విదేశాలనుంచి దిగుమతి చేస్తున్నాం స్పేరు పార్టులు దొరకడంలేదు కేంద్రప్రభుత్వ అనుమతితో గత సంవత్సరం పదిలక్షల రూపాయలు స్పేరు పార్టులు తెచ్చి working order లో పెట్టినాము అంతే కాకుండా మనమే కొన్నికొన్ని parts యిక్కడనే repair చేసుకునే పరిస్థితిని ఏర్పాటు చేసు కున్నాము ఏమయినా వీటి కార్యక్రమం చూస్తే చాలా బాగుందనీ, తృప్తి కరంగా ఉందినీ మనవి చేస్తున్నాను 1960-61 సంవత్సరంలో 55,724 గంటలు పనిచేశాయి 1961-62 లో 66,236 గంటలు పనిచేశాయి 62-63 లో 75,059 గంటలు పనిచేశాయి 63-64 లో మార్చి ఆఖరుకు 44,242 గంటలు పనిచేశాయి ఇంకా 35 గంటలు పనిచేసే అవకాశం ఉంది ఆందుకుగాను యీ కార్యక్రమం బాగాలేకపోవడం అనేది లేదని మనవి చేస్తున్నాను

(శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య గంటలు మాత్రమే చెప్పారు ఎన్ని బుల్‌డోజర్సు పనిచేశాయో కూడా చెప్పాలని కోరుతున్నాను

శ్రీ ఎ బలరామిరెడ్డి ఆ భోగట్టా తరువాత అందజేస్తాము మనకు క్రొత్త బుల్‌డోజర్సు హెచ్చుగా రాలేదు సుమారు వంద బుల్‌డోజర్సు ఉంటే గత సంవత్సరం 15 క్రొత్తగా కొన్నాము ఆ సంఖ్య విపరీతంగా పెరిగిపోయి నట్టు ఎక్కడా లేదు

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య ఒ బుల్‌డోజరు average ఎన్ని గంటలు పనిచేసిందో చెప్పండి

(శ్రీ ఎ బలరామిరెడ్డి ఇప్పుడు చెప్పలేను. గత మూడు నాలుగు సంవత్స రాలలో 15 బుల్‌డోజర్సు క్రొత్తవితీసినాము I think we have purchased 15 bulldozers in the last two or three years. అందువల్ల యిచ్చిన సంఖ్యలు తారుమారు అయే అవకాశం లేదు తరువాత రాజగోపాలనాయుడు గారు చెప్పారు తెలంగాణాలో ధాన్యం per acre yield low గా వుందని దానిని అభివృద్ధి చేయడానికి ఏ కార్యక్రమం తీసుకున్నారన్నారు Dry farming కార్యక్రమం pilot project క్రింద పెట్టినాం దానితో తెలంగాణా అభి

వృద్ధి అవుతుందని చెప్పలేను దానికిగాను ముఖ్యంగా dry lands లో ఎక్కువ పంట పండించాలంటే soil conservation, contour bunding ఎక్కువగా చేయాలని ఉద్దేశ్యం ఉన్నది దానికిగాను ఇప్పుడు soil conservation కూడా చాలా చురుకుగా జరుగుతోందని చెప్పడానికి సంతోషంగా ఉంది 1961-62లో 22,354 ఎకరాలకు మాత్రమే చేస్తే 1962-63లో 26,103 ఎకరాలకు పెరిగింది 1963-64లో 44,254 ఎకరాలకు పెరిగింది 1964-65లో 75 వేల ఎకరాల contour bunding చేయడానికి ప్రయత్నం చేస్తున్నాం 1965-66లో ఒకలక్ష ఎకరాలు contour bunding మన రాష్ట్రంలో చేయాలని ప్రయత్నం చేస్తున్నాను ఎరువులుసప్లయి ఎక్కువ చేయడం agricultural practices క్రొత్త విధానం చెప్పడంవల్ల వ్యవసాయం ముందుకు పోతుంది తెలంగాణాలో ఉత్పత్తి పెరుగుతుందని ఆశిస్తున్నాను నిజామాబాదు జిల్లాకు పోయిచూస్తే అక్కడ రైతులు చాలా అభ్యుదయకరమైన పద్ధతులతో వ్యసాయం చేస్తున్నారు వారి results ఆంధ్రప్రాంతం resultsకు ఏమాత్రం తీసిపోవడం లేదని మనవిచేస్తున్నారు వారు ఇంకొకటి అన్నారు Package Programme ప్రతి జిల్లాలోను పెట్టినారు సిబ్బందికి జీతాలు యివ్వడమే గాని రైతులకు ఏమీలాభం లేదనే విమర్శ రాజగోపాలనాయుడుగారు చేశారు వ్రాసుకున్నాను

శ్రీ పి రాజగోపాలనాయుడు వారు వ్రాసుకున్నది తప్పు ఉద్యోగస్థులను నియమించినారు ఇంతవరకు కావలసిన funds యివ్వకపోవడం వల్ల పనిజరగడం లేదని చెప్పాను

శ్రీ ఎ. బలరామిరెడ్డి వారు చెప్పిన దానిని ఒప్పుకుంటాను అతిశయోక్తి లేదు 1963-64లో ఈ పద్ధుక్రింద 30 లక్షలు ఖర్చుపెట్టడానికి ఏర్పాటుచేసుకున్నాము దానిలో 6 లక్షలు మాత్రమే సిబ్బంది ఖర్చు 9 లక్షల రూపాయలు రైతులకు సబ్సిడీక్రింద యిస్తున్నాం 15 లక్షల రూపాయలు Plant Protection equipment కొనడానికి యిస్తున్నాము ఇంకా కొన్నిలక్షల రూపాయలు రైతులను ప్రోత్సహించి prizes యివ్వడానికి డబ్బు ఖర్చుపెడుతున్నాము అందువల్ల 30 లక్షలలో అయిదారు లక్షలు మాత్రమే సిబ్బందిక్రింద ఖర్చవుతున్నది, మిగతాది ఏదోఒక విధముగా రైతుకే ఖర్చవుతున్నది

శ్రీ పి రాజగోపాలనాయుడు అదనులో ఇవ్వాలి

శ్రీ ఎ బలరామిరెడ్డి అదనులోనే ఇస్తున్నాం Results వెంటనే రావు. కొంచెం groove లో పడడానికి సైముపడుతుంది సకాలంలో యివ్వా

అనేఉద్దేశ్యంతోనే Package Programme చేస్తున్నాం, దానిలోభేదాభిప్రాయం లేదు Forest గురించి చెప్పినారు అడవులలో మేకలను మేపుకొననీయడానికి ఏర్పాటు చేయాలి అన్నారు ఒక్కొక్క ఫారెస్టు ఏరియాలో ఒక బ్లాకును ప్రత్యేకించి దానిలో మేకలను మేపుకొనడానికి వీలుకలుగ జేయాలని వారు చెప్పినారు

వారుకనుక హామీనిస్తే నాకు ఏమీ ఆక్షేపణలేదు ప్రత్యేకించిన బ్లాకులోనే మేపుకొంటారా అనేది సందేహము, క్రింది ఫారెస్టు ఉద్యోగస్థులకు రైతులు డబ్బుయిచ్చి మేపుకొంటున్నారు అడవులు చెడిపోతున్నవి అని వారు చెప్పారు ఇప్పుడు కొంత ఏరియాను ప్రత్యేకించి వున్నాము Settlement విషయములో ప్రశ్న వచ్చినప్పుడు వారికి చెప్పాను రైతులు తమ పశువులను మేపుకొనేదానికి గోభూమి అని ప్రతిగ్రామములో వుంటుంది రైతులు హెచ్చుగా మేకలనుపంపి, అదే వృత్తిగా తీసుకొని దానివల్ల లాభము సంపాదించి జీవనము చేయాలనే వారు కొంతమంది వుండడమువల్ల అడవులను సర్వనాశనము చేస్తున్నారు ఒక హద్దులోనే వుంటాయి రిజర్వు ప్రాంతాలకు పోవుఅంటే ఆక్షేపణ లేదు అది ఆచరణ సాధ్యముకాదని మనవిచేస్తున్నాను రైతులకు కావలసిన కలప, కట్టె దొరకడములేదని చెప్పారు రైతులకు కావలసిన కలప ఇవ్వాలని, వారి పనిముట్లకు కావలసిన కర్ర ఇవ్వాలని కంట్రాక్టర్సుకు ఇచ్చిన అగ్రిమెంటులోనే వుంది కంట్రాక్టర్లు చేస్తున్నారా అంటే అది వేరే విషయము ఒక సలహా చెప్పాను ఈమధ్య అనేక మీటింగ్సులో, Forest Advisory Committee Meetings లో ఒక నిర్ణయానికి వచ్చాము ఏ ప్రాంతములోను కో-ఆపరేటివ్ సొసైటీలు అవసరము లేదు ఒక పంచాయితీ గాని, 3, 4 పంచాయితీలుగాని ముందుకువచ్చి ఆ ప్రాంతములోవున్న ప్రజలకు ఈ coupe concession rate కి కావాలని అంటే ఇవ్వడానికి సిద్ధముగా వున్నాము కో-ఆపరేటివ్ సొసైటీగా form చేయవలసిన అవసరము లేదు గత 3 సంవత్సరాలలో ప్రభుత్వానికి వచ్చిన ఆదాయాన్ని సగటునలెక్క వేసి పంచాయితీలకు ఇచ్చేదానికి ప్రయత్నముచేస్తున్నాము అధ్యక్షా, దానితోపాటు అనేక విమర్శలు వచ్చినవి Forest land ను అంతా disreserve చేసి వ్యవసాయానికి ఇవ్వాలని మనవి చేశారు దానికిఒకటే సమాధానము చెబుతున్నాను జనాభా పెరుగుతోంది కట్టెకు అవసరాలు పెరుగుతున్నవి గృహ నిర్మాణాలకు కావలసిన కర్రకు demand ఎక్కువ అవుతోంది ఇతర దేశాలలో వారికివున్న భూభాగములో 40 శాతము భూభాగము అడవిగానే వున్నది మన రాష్ట్రములో 24 వంతులుకూడ అడవులు లేవు ఈనాడు కాకపోయినా ఏనాడయినా అడవులను పెంచుకొనవలసిన వుంది అందుచేత ఫారెస్టు ఏరియాను disreserve చేసి వ్యవసాయాన్ని ప్రవేశపెట్టేదానికి వీలుండ

దని మనవిచేస్తున్నాను సీతయ్య గుప్తగారు చెప్పారు ఇదివరకే వారికి మనవి చేశాను Regulated market bill గురించి చెప్పారు తెలంగాణాలో బాగా పనిచేస్తున్నది ఇతర రాష్ట్రాలవారు మన బిల్లును కాపీ చేసుకొని వారి రాష్ట్రాలలో పెట్టుకొన్నారు ఆంధ్రప్రదేశ్ మొత్తముపైన regulated markets వచ్చి నపుడు ధరలను అదుపులో పెట్టేదానికి, రైతులకు గిట్టుబాటయిన ధరలు దొరికే దానికి వీలు వుంటుందని చెప్పారు వారితో నేను పూర్తిగా ఏకీభవిస్తున్నాను ఆ బిల్లు అంతా పూర్తిఅయినది లా కమిషన్‌వారు చూశారు Redraft చేసి తయారుగా వుంది కాని యీ సమావేశముతోనే సమయము దొరికితే ప్రవేశ పెట్టి చట్టముగా చేసేదానికి ఆక్షేపణ లేదు బిల్లును ప్రవేశపెట్టి సెలక్టు కమిటీకి పంపుకొనేదానికి వీలుంటుంది ఇక వీరరాఘవరావుగారు మాట్లాడుతూ రైతులు తన పట్టా పొలములోవున్న ఫారెస్టు ప్రొడ్యూసును తీసుకొనిపోవాలంటే ప్రభుత్వమువారు ఇబ్బంది పెడుతున్నారు పెర్మిట్స్ సకాలములో ఇవ్వడములేదని చెప్పారు అది free గా వదలివేస్తే చాల miss అవుతుంది అందుచేత ఎవరి దగ్గర ఏవిధమైన డబ్బు తీసుకొనకుండా free గా permits ఇచ్చేదానికి ఏర్పాటు చేసినది కొంత delay అవుతున్నదని complaints వస్తున్నది ఆ delay

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య పెర్మిట్స్ D F O ఇవ్వాలి అధ్యక్షా

శ్రీ ఎ బలరామిరెడ్డి ప్రభుత్వము అంటే ప్రభుత్వమే అన్ని పెర్మిట్సు ఇస్తున్నదా ? జిల్లాలలో వున్న ఉద్యోగస్థుల ద్వారానే పనులు చేసుకొంటున్నాము D F O లే పెర్మిట్సు ఇస్తున్నారు దానిలో కొంత ఆలస్యము జరుగుతోంది దానివల్ల ఇబ్బంది వుందని చెప్పారు ఆలస్యము లేకుండా చేసి పెర్మిట్స్ తొందరగా అందచేసేదానికి ప్రయత్నము చేస్తాను రామదేవ్‌గారు మాట్లాడుతూ ఇక్కడ ప్రభుత్వము Fair Price Shops ను run చేస్తున్నది వాటిని తీసివేయడము న్యాయము కాదని, వాటిని కార్పొరేషన్‌వారే run చేయాలని చెప్పారు వారికి తెలుసు, వారే నన్ను ఒక సమావేశానికి ఆహ్వానించినపుడు వెళ్ళాను అక్కడకు చేరిన పెద్దలందరు Fair Price Shops సక్రమముగా పని చేయడము లేదు అనే విషయాన్ని ఒప్పుకొన్నారు అనేక లోటుపాట్లు వున్నవని ఒప్పుకొన్నారు వాటిని సవరించాలని కొన్ని షరతులు పెట్టాను అక్కడున్న సిబ్బందిని పూర్తిగా మార్చివేయాలని, అక్కడ అమ్మే ప్రతివారి దగ్గరనుంచి రు 500 లు డిపాజిట్ తీసుకోవాలని, వాటిని run చేసేదానికి కావలసిన స్టేట్సు బడి పెట్టాలని షరతులు పెట్టాను ప్రతి రోజు shops ను తనిఖీ చేసేదానికి Civil Supply Department వారికి సహాయము ఇచ్చి quick transport ను అందచేయాలని, ఈ షరతులను ఒప్పుకొంటే shops కార్పొరేషన్ ద్వారా

run చేసేదానికి ఆక్షేపణ లేదని చెప్పాను తరువాత మేయరుగారు వచ్చి నాతో మాట్లాడారు వారితో కూడా చెప్పాను ఇంతవరకు ఆ కార్యక్రమము జరిగినట్లు తెలియలేదు ఇప్పుడైనా 2, 3 రోజులలో పూర్తిచేస్తే నాకు ఆక్షేపణ లేదు కాని అంతకన్ని ఏదో prolong చేస్తామంటే ఒప్పుకొనేది లేదు ఇప్పుడు నడిచే విధంగా వుంటే ప్రభుత్వము ఒప్పుకోదని వారికి మనవిచేస్తున్నాను మేము పెట్టిన షరతులకు ఒప్పుకొంటే కార్పొరేషన్ ద్వారా run చేయడానికి ఆక్షేపణ లేదని మనవిచేస్తున్నాను లగ్రికల్చరిస్టును విద్యను నేర్పించాలని మల్లారెడ్డిగారన్నారు ఏ విధముగా పంట పండించాలనేది నేర్పించాలని అన్నారు ఇప్పుడు జరిగే కృషి అంతా అదే Blocks లో V L Ws గాని, Extension Officers గాని చేసే కృషి అదే అంతేకాకుండా అనేక ప్రదర్శనలు పెడుతున్నాము ఏ విధముగా అధిక ఆహారోత్పత్తిని సాధించగలమనేదానికి కూడా ప్రదర్శనలు జరుపుతున్నాము ఎమ్మిగనూరులో అగ్రికల్చరిస్టును పిల్లలకు improved agricultural practices ను నేర్పించేదానికి ఒక స్కూలును పెట్టాము రైతుల వైపునుంచి అంత హెచ్చుగా ప్రోత్సాహము రావడము లేదని చెప్పేదానికి విచారపడుతున్నాను

(Mr Speaker in the Chair)

దానితో నిరుత్సాహపడకుండా ఈ సంవత్సరము ఘంటసాలలోను, సూర్యాపేటలోను ఇటువంటి స్కూల్సును పెట్టేదానికి ఏర్పాటుచేసుకొన్నాము 1964-65 లో ముందుకువస్తాయి దానివల్ల అగ్రికల్చరిస్టులకు కావలసిన సలహాలు ఇచ్చేదానికి వీలువుంటుంది ఈ సందర్భములో ఒక మాట అన్నారు Agriculture University ని పెట్టబోతున్నారు కేవలము డిగ్రీలను confer చేసేదానికి అయితే వృధా అవుతుంది అని చెప్పారు ఆ ఉద్దేశముతో అగ్రికల్చర్ యూనివర్శిటీ ప్రారంభించబడలేదు బిల్లు Pass చేసుకొన్నాము విద్యావిధానములో గొప్ప మార్పు తేవాలని, rural bias తో ఎక్కువగా practical training ఇచ్చి రైతులకు సహాయపడే విధానముతో వుండే విద్యను వారికి నేర్పించాలని Agriculture University ని పెట్టుకొన్నాము అటువంటి మార్పులు తెచ్చేదానికి వీలుఅవుతుందని మనవి చేస్తున్నాను అక్కడున్న కంపోస్టు పిట్స్ సరిగా పనిచేయడములేదని చెప్పారు ప్రతిరోజు V L Ws, Extension Officers ప్రతి కంపోస్టు పిట్ చూసేదానికి వీలుండదు అక్కడున్న ప్రజలు సహాయము చేస్తేనే జయప్రదమవుతుంది V L Ws కి, Extension Officers కి ఇతర కార్యక్రమాలు వుంటాయి వ్యవసాయాన్ని ప్రధానముగా చూడాలని ఆదేశాలు ఇచ్చినప్పటికి న్యాయముగా, సక్రమముగా జరుపగలరా అంటే

రైతుల సహకారం ఉండాలి అది లభించినపుడే ఇటువంటి కార్యక్రమము ఎక్కువగా చేసుకొనేదానికి వీలుంటుందని మనవిచేస్తున్నాను మన దేశములో మంచి పశువులు లేవు పాడి చాల తక్కువగా ఉంది ఒక్కొక్క పశువు 4, 5 పౌన్ల పాలకంటె ఎక్కువ ఇవ్వడములేదు దానిని అభివృద్ధి చేయాలని చెప్పారు మీ అందరికి తెలుసు దీనికిగాను ఇప్పుడు Semen Banks అని, Artificial insemination centres అని, key village centres అని ఒక కార్యక్రమాన్ని పెట్టాము మన రాష్ట్రములో 6 Semen Banks వున్నవి 33 Key Village Centres వున్నవి సుమారు 500 artificial insemination centres ఉన్నవి అక్కడ ఉపయోగపడేదానికి విదేశాలనుంచి తెర్సి బుల్సును తెచ్చిపెట్టాము గన్నవరములో 2 ఉన్నవి విశాఖపట్టణములో 2 ఉన్నవి ఇంకొక 4 bulls తెచ్చి 2 bulls ని తిరుపతిలోను, 2 హైదరాబాదులోను పెట్టే దానికి ఏర్పాటు చేస్తున్నాము గవర్నమెంటు యొక్క 14 farms లోను ఉత్తమ జాతికి చెందిన pedigree bulls ని produce చేసే కార్యక్రమాలను వాము చేస్తున్నారు పాలను అభివృద్ధి చేసేదానికి వ్యవసాయ ఎనులను లభివృద్ధి చేసే దానికి కావలసిన పశువులను ఉత్పత్తి చేసేదానికి కార్యక్రమము జరుగుతోంది దానిల్లో ప్రభుత్వము దగ్గరనుంచి ఏహాయము జావ్యము లేదని మనవిచేస్తునాను

అంతేకాకుండా మనకు ఉండే ఫారమ్స్ చాలా బాగా అభివృద్ధిలోనికి వస్తున్నాయని చెప్పటానికి సంతోషిస్తున్నాను గవర్నమెంటు ఫారమ్స్‌లో ప్రభుత్వానికి చాలా నష్టం వస్తున్నదనే విమర్శ చేశారు అది కొంతవరకు నిజమే లెక్కలు చూస్తే 1960-61 వ సంవత్సరంలో 28 లక్షల 81 5 ఖర్చుపెట్టాము 11 లక్షల 57 4 రూపాయలు ఆదాయం వచ్చింది అంటే సుమారు 16 లక్షలు నష్టం వచ్చింది 1961-62 సంవత్సరంలో 32 లక్షలు ఖర్చుఅయింది, 12 లక్షలు ఆదాయం వచ్చింది. 62-63 లో 31 6 లక్షలు ఖర్చు అయితే 15 4 లక్షలు ఆదాయము వచ్చింది కాని ఈ సంవత్సరం ప్రత్యేకంగా కొన్ని చర్యలు తీసుకొన్నాము అక్కడ ఉన్న సిబ్బందిని రిట్రెంచ్ చేయటం గడ్డి పెంచటం, దుబారా తగ్గించటం వంటి పనులు చేయగా పరిస్థితి కొంత మెరుగ్గా ఉంది ఈ సంవత్సరం 24 లక్షలు ఖర్చుపెడితే 15 లక్షలు ఆదాయం వచ్చే పరిస్థితి ఏర్పడింది ఈ సంవత్సరం లోటు 9 లక్షలు మాత్రమే వుంటుంది ఇక్కడ రిసెర్చికి ఎక్కువ ఖర్చుపెడితే రాబోయే 1964-65 వ సంవత్సరంలో వీటిని సెల్ఫ్ సఫిషియంట్ చేయవచ్చును రిసెర్చికి అయ్యే ఖర్చు కూడా ఫారమ్స్ నుండి వచ్చే

ఆదాయం నుండి ఖర్చు చేయాలి, ప్రభుత్వాన్ని ఎట్టర్ పంపుకుండుసే టార్గెట్స్ యానిమల్ హస్బెండ్రీ డిపార్టుమెంటువారికి ఇచ్చారు అక్కడ కొన్ని కమిటీస్ ఏర్పడ్డాయి జిల్లాపరిషత్ అధ్యక్షుడు ప్రెసిడెంటు, అక్కడ ఉన్న డిస్ట్రిక్టు వెటర్నరి ఆఫీసర్ అక్కడ ఉన్న ఫారమ్ సూపరింటెండెంటుతో కమిటి వేశారు వారు సమావేశం అవుతున్నారు ఫారమ్‌లో దుర్వినియోగం అవుతున్నదా, అక్కడ మేత పెట్టటంలో ఏమైనా లోపం ఉన్నదా, చిట్కాలేవి ఉన్నాయనే విషయాలను పరిశీలించి వాటిని సరిచేయటానికి వారు ప్రయత్నించగా కొంత వరకూ ఖర్చు తగ్గింది పై సంపత్సరంలో సెల్ఫ్ సఫిషియంట్ చేయటానికి ప్రయత్నిస్తున్నాము అది నిధించినపుడే ఆ యింతో సంతృప్తి పోతున్నాము, కోళ్ళ ఫారమ్స్ చూసినా మనకు చాలా నష్టం వచ్చింది 7 లక్షలు ఖర్చుఅయ్యేది కాని ఇటువంటి చర్యలు తీసుకోవటంవల్ల ఈ సంవత్సరం 6 లక్షలు ఖర్చు అయి 4 లక్షల వరకు ఆదాయం వచ్చే పరిస్థితి కల్గింది రెండు లక్షలు మాత్రమే నష్టం వస్తుంది పై సంవత్సరం ఆ నష్టం కూడా లేకుండా సెల్ఫ్ సఫిషియంట్‌గా రన్ చేయటానికి ప్రయత్నిస్తామని చెప్పటానికి సంతోషిస్తున్నాను ఎల్లారెడ్డిగారు మాట్లాడుతూ పశువుల వ్యాధులు ఎక్కువ అవుతున్నాయి కోళ్ళ వ్యాధులు ఎక్కువగా అవుతున్నా యీ ప్రభుత్వం తగిన శ్రద్ధ తీసికోవటంలేదు, ఏమీ శుభాయమ చేయటంలేదు అని చెప్పారు 1962-63 లో 98 లక్షల డోసెస్‌కు సంబంధించిన సిరమ్ మన ఇన్‌స్టిట్యూట్‌లో యానిమల్ హస్బెండ్రీ డిపార్టుమెంటు వారు ప్రొడ్యూస్ చేశారు 6 లక్షల 50 వేల పశువులకు కోళ్ళకు ఇన్‌జెక్షన్స్ ఇవ్వటం జరిగింది అందువల్ల ఇటువంటి ఇన్సిడెంట్స్ చాలావరకు తగ్గాయి 1962-63 లో 140 ప్రాంతాలలో ఈ వ్యాధి సోకింది ఒప్పుడు లక్షలకొలది చచ్చిపోయిన కోళ్ళు 1962-63 లో 3805 మాత్రమే చచ్చిపోయాయి చనిపోయిన సంఖ్య తగ్గినందుకు సంతోషంగా ఉంది పశువులకు ఇతర వ్యాధులు రాకుండా కంట్రోలు చేయటానికి మనకు కావలసిన సిరమ్ అంతా మన ఇన్‌స్టిట్యూట్‌లోనే తయారుచేస్తున్నారు మనకే కాకుండా ఇతర రాష్ట్రాలకు ఈ సీరమ్ ఎగుమతి చేసే పద్ధతిలో మనం ఉన్నామని చెప్పటానికి సంతోషిస్తున్నాను. 85 మొబైల్ వెటర్నరి యూనిట్స్ మన రాష్ట్రంలో పని చేస్తున్నాయి ఈ వ్యాధిని కంట్రోల్ చేయటానికి వీటి సంఖ్య ఈ సంవత్సరం 5 కు పెంచటానికి ప్రయత్నం చేస్తున్నాము అవి పెంచినందువల్ల గ్రామీణ ప్రాంతాలలో ఎక్కువగా సహాయం చేయటానికి వీలవుతుందని మనవిచేస్తున్నాను ఫారెస్ట్ డిపార్టుమెంటులో కరప్షన్ ఎక్కువగా ఉందని చెప్పారు దానికి ఇదివరకే సమాధానంచెప్పాను, వి రామా

రావుగారు మాట్లాడుతూ పశువుల విషయంలో అజాగ్రత్త జరుగుతున్నది, బ్రీడింగ్‌కు తగిన సౌకర్యాలు కలుగచేయటంలేదు అని అన్నారు దానికి ఇదివరకే సమాధానం చెప్పాను మనము ఉండే ఈ సెమెన్ బ్యాంక్స్‌ను పది వరకు పెంచుకోవాలనే దృక్పథంతో ముందుకు పోతున్నాము మనకు 500 సెంటర్స్‌లో ఈ కార్యక్రమం జరుగుతున్నది అందుపల్ల మన పశు సంతతిని అభివృద్ధి చేసుకొనటానికి, ఉత్తమజాతి పశువుల క్రింద మార్చటానికి వీలుంటుందని మనవి చేస్తున్నాను రామారావుగారు పైలట్ ప్లెయింగ్ సెంటర్ అంటే ఏమిటని అడిగారు మనం గన్నవరం బ్లాకులో ఒకటి పెడుతున్నాము మన రాష్ట్రంలో ఉండేవారికి శిక్షణ యివ్వటానికి ఒక ఫ్యాక్టరిని నెలకొల్పబోతున్నాము దానికి మొత్తం 7 లక్షల 80 వేలు ఖర్చవుతుంది కేంద్రప్రభుత్వంవారు ఈ డబ్బును మనకు అంద చేస్తారు దానిలో 75% కేవలం ఉచితంగా, గ్రాంటుగా యిస్తున్నారు 25% మాత్రం వారికి వాయిదా పద్ధతి మీద చెల్లించాలి అదంతా పూర్తయినది ఈ సంవత్సరం ప్రారంభించి ఒక సంవత్సరం లోపల ఈ కార్యక్రమం పూర్తి చేయటానికి కృషి చేస్తున్నాము సౌత్ ఇండియాలో ఇది ఒక్కటే సంస్థ దీనివల్ల లాభం ఏమిటంటే చచ్చిపోయిన పశువుల చర్మం చెడిపోకుండా తీసే విధానం అక్కడ ట్రైనింగ్ ఇస్తారు తీసిన తరువాత మాంసంతో అది పనికిరాకుండా పారవేయకుండా కోళ్ళకు, పశువులకు పుష్టికరమైన ఆహారం ఉత్పత్తి చేయటం, అక్కడ ఉండే ఎముకలు పొడి చేసి పశువులకు ఆహారము, ఎరువులు తయారు చేయటం మొదలైనవి జరుగుతాయి ఈ స్కీమును తొందరలో ప్రారంభించి వర్కింగ్‌లోకి రావటానికి ప్రయత్నిస్తామని మనవి చేస్తున్నాను

ఖాలిరెడ్డిగారు కొన్ని విషయాలు చెప్పారు స్టాటిస్టిక్స్ సరిగా లేవని చెప్పారు వాటిని ప్లానింగ్ మినిస్టరుగారు చూస్తారనుకోంటాను కాటిల్ ఇన్స్యూరెన్స్ లేదన్నారు ప్రభుత్వంలో లేదు కాని ప్రైవేటు ఫారమ్స్ రెండు మూడు వున్నాయి వారు పశువు యొక్క ధరలో 75 వ వంతు ధరకు పైగా 5 నుండి 7 పర్సంటు ప్రీమియమ్ తీసుకొని ఇన్స్యూర్ చేస్తున్నారు ఎవరైనా చేసుకోవచ్చు ఆ ఫెసిలిటి రెండు మూడు కంపెనీల వల్ల లభిస్తున్నదని మనవి చేస్తున్నాను ప్రభుత్వం క్రాప్ ఇన్స్యూరెన్స్‌ను ప్రవేశపెట్టటానికి కొంతవరకు కృషిచేసింది దానికి ఒక కమిటి ఏర్పాటుచేశాము వారు రిపోర్టుయిచ్చే పరిస్థితిలో వున్నారు కాని కేంద్రప్రభుత్వం పార్లమెంటులో ఒక రూలు పెట్టి చేయబోతున్నాము కనుక రాష్ట్రం చేయవలసిన అవసరం లేదనే అభిప్రాయాన్ని వెలిబుచ్చారు ఏమైనా ఏమాత్రం అశ్రద్ధ చేయకుండా ఉత్సాహంగా చేయాలనే కుతూహలం

ఉంది పార్లమెంటులో చట్టం పాస్ అయిన తరువాత ఏ విధంగా ప్రవేశపెట్టాలో ఆలోచిస్తాము దానికి కావలసిన ఏర్పాట్లు అన్ని జిల్లాలనుండి సేకరించి చేయటానికి ముందుకు పోతున్నామని మనవిచేస్తున్నాను

సింగయ్యగారు మాట్లాడుతూ పొగాకు గురించి చెప్పారు కొన్ని విషయాలలో వారితో ఏకీభవిస్తున్నాను కాని దానిలో ఒక చిక్కు ఉన్నది గత సంవత్సరము 2 లక్షల 30 ఎకరాలు ఈ పంటకు పెట్టుకొన్నాము కాని గత సంవత్సరం అది మంచి భూములలో పండించాలి, కనుక మీరు అన్ని చోట్లా పండించవద్దు, పండిస్తే మంచి క్వాంటిటి రాదు అని ఎగ్రికల్చర్ డిపార్టుమెంటు వారు చెప్పినా వినకుండా ఇంకా 80 వేల ఎకరాలకు పెంచి ఆ పంటను వేశారు అందువల్ల మార్కెటులో యిబ్బందులు వచ్చాయి ఈ సంవత్సరం వాతావరణంలో మార్పులు రావటంవల్ల, వర్షంలో మార్పులురావటంవల్ల క్వాంటిటి దిగుబడిలో మార్పు వచ్చింది ఏమైనా ఎక్కువ ప్రొడక్షన్ తీసుకోవాలనే ఉద్దేశం మనసులో పెట్టుకొని అక్కడ ఉండే ఐ ఎల్ టి డి కంపెని కాని ఇతర కంపెనిలు కాని రైతులను ఎక్స్‌ప్లాయిట్ చేస్తున్నారు గత మాసం 19వ తేదీన నేను అక్కడకు వెళ్ళి ఆ కంపెనీలను సమావేశపరచి రైతులకు ఉండే ఇబ్బందులు చెప్పి, వారి కాస్ట్ ఆఫ్ ప్రొడక్షన్ జాస్తి అయింది, రేకులు దొరకటంలేదు, కోల్ దొరకటం లేదు, కాస్ట్ ఆఫ్ లేబర్ జాస్తి అయినదని మీరు సానుభూతి చూపకపోతే లాభం లేదు ఈ సంవత్సరం క్వాంటిటి, క్వాలిటి తగ్గాయి అందువల్ల సానుభూతితో ఆలోచించి న్యాయమయిన ధర, అతనికి గిట్టుబాటు అయే ధర కనీసం ఆయన ఖర్చుపెట్టినదన్నా ఆయనకు వచ్చేటట్లు ఇవ్వాలని నేను చెబితే చూస్తాం, ఆలోచిస్తాం అని చెప్పారే కాని రెండు రోజుల తరువాత మళ్ళీ పాతపాటే పాడటం ప్రారంభించారని చెప్పింది వినటానికి నేను విచారిస్తున్నాను కాని ఏమైనా సరే యింకో విషయం ఏమిటంటే ఈ సంవత్సరం ప్రప్రథమంగా రష్యావారు మార్కెటులోకి వచ్చినారు కాని దురదృష్టం ఏమిటంటే ఆ రష్యావారు కూడ యిక్కడ ఉండేటటువంటి middlemen దగ్గరకే పోతున్నారు ఈ సరుకు కొనేదానికి అంటే నేను వారినీ నిందించడంలేదు వేరు యితరమైనటువంటి machinery యిక్కడ లేదు వేరే organisation లేదు కాబట్టి వారుకూడ వారికి godowns లేవు కాబట్టి organisation లేదు కాబట్టి యిక్కడనుండే middlemen పైన ఆధారపడి కొనడం వలన రైతుకు న్యాయమైనటువంటి ధర రావడంలేదు అనేటటువంటి విషయంలో నాకేమీ భేదాభిప్రాయం లేదు కాని నేను మొన్న ఢిల్లీకి వెళ్ళినప్పుడు State Trading Corporation తో

మాట్లాడినాను నిన్న మన ఏజంటు ఢిల్లీనుంచి నాకు ఫోన్ చేసినాడు మాదప్ప, ఈ నెల 10 వ తేదీ గుంటూరుకు, I.L.T.D.S.T.C తాలూకు ఉద్యోగస్తులు కొందరు వచ్చేదానికి ఒప్పుకున్నారు వారు యీ స్కేలులో ఈ సంవత్సరం కొంతమట్టుకు కొనేదానికి ఒప్పుకున్నట్లు తెలుస్తున్నది కాని వారు వచ్చిన తరువాత వారికి ఉన్న చిక్కులేమిటో పరిశీలించవలసిన విధానం ఉన్నది కాని ఏమైనాసరే రైతుకు నిజమైన రక్షణ కలిగించాలంటే మనం ఈ Trading and Marketing Societies కు ఏర్పాటుచేసి వాటి ద్వారా దీనిని market చేసి వాళ్ళకు కొంత ద్రవ్యసహాయం చేసి వాళ్ళ ద్వారా రైతుకు కొంతమట్టుకు పంట కాలంలో డబ్బు advance చేస్తే ఆ పండినదంతా మార్కెటు చేసిన తరువాత మిగిలిన డబ్బు ఆతనికి యిచ్చేటటువంటి విధానాలలో ఈ సొసైటీలను పెంపొందించాలని ప్రయత్నం చేస్తున్నాము 1964-65 లో ఈ societies కున్న ఏర్పాటు చేయబడుతవి దానితోబాటు S.T.C వారు మనకు కొంత ద్రవ్య సహాయం చేస్తే దానిలో కొంతమట్టుకు రైతుల కష్టనష్టాలను తొలగించేదానికి వీలవుతుందని చెప్పి మనవిచేస్తున్నాను ఈ సందర్భంలో 7 వ తేదీనాడు అక్కడ ఉండేటటువంటి రైతుసోదరు లందరు అక్కడకు రావలసినదిగా నన్ను ఆహ్వానించారు మళ్ళీ తిరిగి గుంటూరు పోయి స్వయంగా వాళ్ళకు ఉండేటటువంటి యిబ్బందుల తెలుసుకొని 10 వ తేదీ S.T.C ఉద్యోగస్తులు వచ్చినప్పుడు వారికి ఈ చిక్కులన్నీ చెప్పేదానికి వీలవుతుందని రేపు నేను అక్కడకు వెళ్ళి పరిశీలిస్తాను యిన్ని చర్యలు తీసుకున్నా రైతు సోదరులకు మాత్రం నా మనవి ఒకటి ఉన్నది వారుమాత్రం ఈ ఏకరేజ్‌ని కొంత తగ్గించుకోడానికి ప్రయత్నం చేయాలి ఏకరేజ్‌ని తగ్గించుకుంటే ఎప్పుడైతే ప్రొడక్షన్ డిమాండుకన్న ఎక్కువ అవుతుందో అప్పుడు ధరలు యితరులు exploit చేస్తారనేటటువంటి విషయం గుర్తించుకొని కొంతమట్టుకు 10 ఎకరాలు వేసే ఆయన 8 ఎకరాలు వేస్తే 8 ఎకరాలతోనే ఈ డబ్బు వచ్చే విధంగా దానిని grow చేయవచ్చుననే విషయం రైతు సోదరులు గుర్తించి ఏకరేజ్‌ని రానున్న సంవత్సరంలో కొంతమట్టుకు తగ్గించాలని నేను ఆశిస్తున్నాను అక్కడ వాళ్ళు తగ్గించేదానితో బాటు మనం ఈ చర్యలు తీసుకొని ఈ societies అన్నీ ఏర్పాటుచేసి S.T.C వాళ్ళను కూడ ఈ market లో ప్రవేశపెట్టి వాళ్ళ దగ్గర కొంత ద్రవ్యసహాయంపొందితే ఈ చిక్కులు కొంతమట్టుకు తగ్గవచ్చునని ధైర్యంతో ముందుకు పోగలమని అనుకుంటున్నాను

ఒక గౌరవ సభ్యుడు ప్రభుత్వమే— ఇప్పుడున్న నాగుబడి భూమిని దృష్టిలో పెట్టుకొని ఎంతభూమి ఉన్నరైతు ఎంత పొగాకు సాగుచేయాలనేది ఆర్డరుచేస్తే, అట్లా అయినా అదుపులోకి వస్తుందేమో ప్రభుత్వం ఆలోచిస్తుందా ?

శ్రీ ఎ బలరామిరెడ్డి మేము అటువంటి ఆర్డరుపేస్తే కొరివిపెట్టి తల గోకినట్లే మీరు తిడతారు మమల్ని ఏపంట వేయవలసినదీ కూడ నిర్ణయించాల్సింది ప్రభుత్వమేనా, రైతుకు అంతమాత్రం స్వేచ్ఛ అనే అభిప్రాయాలుకూడా రావచ్చు కాబట్టి అది న్యాయమైన పనికాదు వారి సహకారం ఉండాలి వారికి తెలుసు దీనిలో ఇబ్బందులుకూడ వారు గుర్తించి Agricultural department వారు చెప్పే విషయాలను కానివ్వండి మనంచెప్పే విషయాలను కానివ్వండి వీటినిగురించి వా రేదీనిని కొంతవరకు తగ్గించుగుంటే బాగుంటుందని నా అభిప్రాయం

శ్రీ వి శ్రీకృష్ణ దానికికూడా difficulty ఉన్నదండి మామూలుగా

శ్రీ ఎ బలరామిరెడ్డి Soil conservation గురించి దామోదర రెడ్డిగారు చెప్పారు ఇదివరకు నేను చెప్పాను దానిలో ఏవిధంగా ప్రభుత్వం ముందుకు పోయేటటువంటి విషయం కానివారు కూడా చెప్పినారు Milk Collection Centres మా ప్రాంతంలో ఎక్కువగాలేవని చెప్పినారు ఇప్పుడు ప్రభుత్వంయొక్క ఉద్దేశ్యం ఏమిటంటే ఈ జంట నగరాలకు కావలసినటువంటి ఏఎత్తు పాలకు సరఫరా చేయాలనేటటువంటి ఉద్దేశ్యంతో మనం integrated milk project ను ప్రవేషపెట్టుకుంటున్నాము, అధ్యక్షా పనులు చురుకుగా జరుగుతున్నాయి కట్టడాలు కడుతున్నాము హైదరాబాదులో కట్టడం అప్పుడే సీలింగు లెవెల్‌కు వచ్చింది ఇక్కడున్న చిల్లింగ్ సెంటర్సు ఏర్పాటు చేసుకుంటున్నాము ఇప్పుడు మనకుఉన్న Chilling Centre ఒక్కటే కాబట్టి ఎక్కువగా milk గ్రామాలనుంచి సేకరించి దానిని నిలవచేసి హైదరాబాదులో సప్లై చేసే దానికి వీలులేకుండా ఉన్నది మనం 3 Chilling Centres ను ఏర్పాటుచేసుకోబోతున్నాము మాద్‌నగర్‌లో ఒక Chilling Centre 1965-66 లో కమిషన్ అవుతుంది ఈ లోపల విజయవాడనుండి కూడ కార్యక్రమం పూర్తి అవుతుంది అప్పుడు ప్రతిరోజు అక్కడనుండి ఒక వాగన్ పాలు తీసుకొచ్చేదానికి ఏర్పాట్లు చేసుకొంటున్నాము అప్పుడు మనం ఇక్కడ గ్రామప్రాంతాలలో milk collection centres పెట్టడమే కాకుండా మన హైదరాబాదు, సికిందరాబాదు

కాంటోన్‌మెంటు పరియాలకు ము ూాు 500 మిల్కు-బూత్‌లు పెట్టి ఇక్కడఉండే టటువంటి ప్రజలకు కావలసిన యావత్తుపాలను సరఫరాచేసే ఉద్దేశంతో పోతు న్నాము ఈపని జయప్రదంగా జరుగుతుందని నేను ఆశిస్తున్నాను అది according to schedule పోతుందని మనవిచేస్తున్నాను Plant protection కార్యక్రమం జరగడం లేదని చెప్పినారు దానినిగురించి ఎక్కువగా చెప్పకుండా కొన్ని figures మాత్రమే చెప్పి, నేను ఇంకో 2 విషయాలు చెప్పి సెలవుతీసు కుంటాను అధ్యక్షా 1961-62వ సంవత్సరంలో Agricultural Department వారు చేసినటువంటి కృషివల్ల 28 77 లక్షల ఎకరాలకు మనం ఈ మందులు చల్ల గలిగినాము 1962-63లో 33 లక్షల ఎకరాలకు పెరిగినది 63-64లో 50 లక్షల ఎకరాల వరకుకూడ పెరిగింది అదేవిధంగా మనకు 62-63 లో ముమారు 8 వేల డస్టర్స్, స్ప్రేయర్సు ఉంటే, 63-64లో 9 వేల పైవరకు కూడ దాటినాయి ఈ సంవత్సరం దానిని 11 వేల వరకుకూడ పెంచేటటువంటి ఏర్పాటు చేసుకున్నాము, అందుకు ఒక హెలికాప్టర్‌నుకూడ కొని ఎక్కడ పీల్తె తే అక్కడ రైతులకు శీఘ్రంగా ఈ మందు చల్లించేటట్టువంటి కార్యక్రమం చేయాలనిచెప్పి ముమారు రూ 5½ లక్షలు ఖర్చుతో కొనాలనిచెప్పి కేంద్ర ప్రభుత్వం వారికి ఫారెన్ ఎక్స్చేంజ్ ఇవ్వమని కోరినాము అది వారు ఇచ్చినప్పుడు జయప్రదముగా అవు తుందని ఆశిస్తున్నాను సర్వేశ్వరరావుగారు అనేక విషయాలు చెప్పినారు ఇది వరకు ఈ చెరుకు ఫాక్టరీస్ ధరలు రైతులకు ఇవ్వడం లేదనేటటువంటిది వారు కూడ చెప్పినారు దానికి ఇదివరకే నేను సమాధానం చెప్పినాను అప్పుల విషయం చెప్పినారు దానికికూడ పలిధంగా కోఆపరేటివ్ క్రెడిట్ ఇన్‌సెన్సివ్ మెచ్యూరింగు స్కీమ్స్ వగైరా కార్యక్రమాల క్రింద మనం ఇచ్చేది, రైతులకు కొత్తగా ఇవ్వదలచుకున్న రూ 5 కోట్లు ఎరువుల అప్పుతో ఇది కొంతవరకు మెరుగవుతుందనే విషయం నేను వారిదృష్టికి తెచ్చినాను తిరిగి వాటినిగురించి చెప్పవలసినటువంటి అవసరం లేదు అన్ని డిపార్టుమెంట్సుగురించి చెప్పి ఫిషరీస్ గురించి ఏమీ చెప్పకపోతే బాగుండదని ఒక విషయం మాత్రం చెబుతాను బహుశః గోపిడి గంగారెడ్డిగారు చెప్పినారనుకొంటాను ఇక్కడ చిన్న చేపపిల్ల లను తీసుకొచ్చి చెరువులలో వదలుతున్నారు, వాటిని పెద్దవి తినేస్తున్నాయని చెప్పినారు అయ్యా చిన్న చెరువులలో పెద్దచేపలు ఉండవు కాబట్టి అక్కడ 2 అంగుళాల పొడవు కలిగినటువంటి చేపపిల్లలను వదలుతున్నాము అయితే పెద్ద రిజర్వాయర్సులో రివర్సులో 6 అంగుళాల పొడవువచ్చినవాటిని వదలుతున్నాము అందువల్ల అక్కడవాటికి అటువంటి ప్రమాదం ఏమీ జరుగదు అవి అభివృద్ధి

అయ్యేటటువంటి పరిశ్రమకూడా జరుగుతున్నది కాని వాటివల్ల ప్రభుత్వ ఆదాయం పెరుగుతున్నదని చెప్పేదానికి ఫిగర్సు ఉన్నాయి అవి గత సంవత్సరంలో సుమారు 40 లక్షల సీడ్‌ను డిస్ట్రిబ్యూట్ చేసినాము దానివల్లమన ప్రభుత్వానికి వచ్చేటటువంటి ఆదాయంకూడా హెచ్చుగా పెరుగుతున్నదని చెప్పేదానికి సంతోషంగా ఉన్నది అంతేగాక అధ్యక్షా, కోనసీమ ప్రాంతంలో మాస్టర్ ప్లాను అనేది వేసి సుమారు రూ. 46 లక్షల ఖర్చుతో ఆ ప్రాంతంలో ఉండేవారికి కొంత సహాయం చేయాలని అనుకున్నాము ఫిగర్సు వచ్చినాయి అధ్యక్షా ఇప్పుడే మనం 61-62లో 35 లక్షల పిల్లలను పంచిపెట్టి రూ 77 వేలు ప్రభుత్వానికి ఆదాయం వచ్చింది 62-63లో 40 8 లక్షల చేపపిల్లలను పంచిపెట్టడం జరిగింది 63-64లో 68 లక్షల చేపపిల్లలను పంచినాము దానికి ప్రభుత్వానికి 250 వేల రూపాయల ఆదాయం వచ్చింది కోనసీమ ప్రాంతంలో మాస్టర్ ప్లాన్ అనేది పెట్టి 46 లక్షల రూపాయల ఖర్చుతో ఒక పెద్దస్కీమ్‌ను ఏర్పాటుచేసుకున్నాము దానికి అక్కడ సొసైటీవారుకూడా కావలసినంత షేర్ ధనం ఇచ్చినారు ఇప్పుడు కేంద్రప్రభుత్వం వారు మొదటి ఇన్‌స్టాల్‌మెంటుగా రూ 5 లక్షలు మంజూరు చేసినారు దానివల్ల అక్కడ కార్యక్రమం సక్రమంగా జరగేదానికి ఉత్తర్వులు కూడ ఇస్తున్నాము ఈ కార్యక్రమం బాగా జరుగుతున్నది ఆ ప్రాంతంలో ఉండే బెస్తవారికి, ఇతరులకు కూడను దొరికేదే కాకుండా అక్కడ ఉండేవారికి చేపలు ఎక్కువగా దొరికే అవకాశం ఏర్పడుతుందని మనవిచేస్తున్నాను ఇవన్నీ చెప్పిన తదువాత మనం చేసే రీసెర్చిని గురించికూడ ఒక మాట చెప్పకుండాఉంటే బాగుండదు అధ్యక్షా మన రీసెర్చి సెంటర్సు చాల బాగా పనిచేస్తున్నాయి ముఖ్యంగా చెరుకు విషయంలో మన అనకాపల్లి చేసేటటువంటి కృషి నేను చెప్పడమే కాదు అక్కడ కమ్యూనిస్టు గౌరవ సభ్యులుకూడ ప్రశంసించారు దానిలో ఇప్పుడు కొత్తగా వాళ్ళు 997 అని ఇంట్రడ్యూస్ చేసినారు 2, 3 సంవత్సరాల క్రిందట అది ఈ సంవత్సరం సుమారు 15 వేల ఎకరాలవరకు పెరిగింది అంతే కాక ఇతర రాష్ట్రాలవారు మైసూరువారు ఒరిస్సావారు వచ్చి ఈ చెరుకును విత్తనంగా తీసుకొనిపోయే పరిస్థితి కలిగింది అంతేకాక మెట్ట ప్రాంతాలకు కావలసినటువంటి చెరుకు వెరైటీస్‌ను ఎన్నిక చేసేందుకుకూడ వాళ్ళు కొక్కిక్‌ను వాళ్ళు ఎవాల్వు చేసినారు అందువల్ల ఈ చెరుకు పరిశ్రమలోనే పెద్దమార్పు వచ్చేటటువంటి అవకాశం కలిగింది ఈ 997 ఎక్కువగా ప్రవేశపెట్టడంవల్ల ప్రతి ఎకరానికికూడ ఒక టన్, 1 1/4 టన్ చెరుకు ఎక్కువ ఉత్పత్తి చేసేటటువంటి అవకాశం కూడ పెరిగింది అందువల్లరైతుకుకూడ ఎక్కువలాభం కలిగేటటువంటి విత్తనం

రాబోతుంది అంతేకాదు ఇది ఎర్లీగా పంటకు వస్తుంది అంచువల్ల చెరుకు ఫాక్టరీలు ఇంతకుముందువలె 3, 4 మాసాలే కాకుండా 5 మాసాలు ఆడిఎక్కువ చక్కెర ఉత్పత్తి చేసేటటువంటి పరిస్థితి కూడ కలుగుతుందని చెప్పి నేను అనుకుంటున్నాను అంతేకాదు ఇది earlyగా పంటకువస్తుంది అంచువల్ల చక్కెర factories 3, 4 మాసాలే కాకుండా, 5 మానాలుకూడా ఆడి ఎక్కువ చక్కెర ఉత్పత్తి చేసేటటువంటి పరిస్థితి కూడా కలుగుతుందని అనుకుంటున్నాను అరు వాత వరి ధాన్యాలలో ఈ అక్కుళ్లు పంట విషయంలో వర్షం జాస్తిఅయినా సరె, వర్షం లేకపోయినా సరే, ఎరువులు జాస్తీఅయినాసరే, అవి పడిపోతుందని, అందువల్ల పంట తేలిపోతుంది అనేటిటువంటి విమర్శ ఉన్నది దాన్ని గురించి రైతులు ఇబ్బంది పడుతున్నారని అంటున్నాను అందుకుగాను Japan varieties తో cross చేసి ఒక ఎనిమిది కొత్త high breed varieties ను ఎర్పాటు చేసినాము ఇది రైతు పొలాల్లోనే trials కు ప్రవేశపెట్టడానికి ఈ సంవత్సరం Agriculture Department పూనుకొంటుంది అది జయప్రదం అయినప్పుడు మనవంటను ఎక్కువగా అభివృద్ధి పరచేదానికి, రైతుకు కష్టాన్ని తొలగించేదానికి వీలు అవుతుందని మనవిచేస్తున్నాను అంతేకాదు, రెండవ ఎంపికు మనకు MTU 15 అనే crop ఒకటి ఉన్నది ఇప్పుడు అది ఫిబ్రవరిలో నాటి ఏప్రిల్‌లో harvest చేసేటటువంటి విధానం కాని దీనివల్ల కొన్ని చిక్కులుకూడా ఉన్నాయి దానికి మార్చి, ఫిబ్రవరి మాసాలలో నీరు వృధాగాపోయే పరిస్థితి కన్పిస్తుంది అందువల్ల, దీనిని late గా plant చేయడంచేత ఏప్రిల్ మాసములో నీరు దీనికి తగ్గేటటువంటి పరిస్థితికూడా కలుగుతుంది అందువల్ల రైతుకు చాలా ఇబ్బంది ఉంటుంది దానికి గాను, కొత్తగా కొన్ని cultures మనవాళ్లు తయారు చేశారు అవి 8818, 8343, 45588 ఈకొత్త trials జయప్రదం అయిన్పుడు ఇవి జననంలోనే నాటితే, నీటి ఎద్దడిని వారించేదానికి వీలు అవుతుంది పీటికి రోగాలు కూడా రానటువంటి ధాన్యంగా దీనిని ఎర్పాటుచేస్తున్నారు, అంచువల్ల రెండవ పంటలోకూడా మార్పువచ్చి దీనిని లాభసాటిగా చేసుకొనెదానికి వీలవ్వ తుంది అందుకుగాను Agriculture Department వాళ్లు ఈ విషయంలో కృషి చేస్తున్నారు అంతేకాదు జొన్నలో కొన్ని high breed varieties ను, for the first time, మన హిందూ దేశంలోనే trials చేసేదానికి మన Agriculture Department వారు Lam farms లో కృషి చేసినారు HJ-1, HJ-5, HJ-15 అనేటటువంటి కొత్త varieties ను చేసినారు ఇది మొట్టమొదటగా మనదేశంలోనే trials చేస్తున్నారు దానివల్ల 25 percent

ఎక్కువ yield వచ్చేటటువంటి పరిస్థితి [illegible] MS × IS 84 అనేటటువంటి ఒక కొత్త variety ని మేము trials లో పెట్టుకొన్నాము ఎమిగనూరులో దీనిని ప్రయోగాత్మకంగా చేసినప్పుడు, ఎకరాకు అయిద్ వేల పౌనులు పంట్నలు వండింది అంతేగాక, ఈ జొన్నలో, ఇబ్బంది ఉండేది ఈ ప్రాంతములలో పీసిన [illegible] పంట్నలు, పంటకాలం 10, 20 మైళ్ళలో వేస్తే అయ్యేది లేదు అట్లు కాకుండా, ఈ cosmopolitan varieties ఇవన్నీ జయ ప్రదం అయ్యేదానికి వీలుంటుంది రెండు కాలములలోకూడా దీనిని వేసేదానికి వీలుంటుంది Yield కూడా పెంచ్చుగా వస్తుంది దనివల్ల రైతుకు పెచ్చుగా ఆదాయము వచ్చేదానికి వీలుంటుందని మనుకొంటున్నాము దీనికి ముఖ్యంగా Research Department వారిని ప్రోత్సహించవలసి యుంటుంది మనకు యీ maize లో ఒక విప్లవాత్మకమైన మార్పు వచ్చింది అంటున్నారు Deccan Mecca అనేటటువంటి variety ని వీరు సంపన్నరాలలో వాళ్ళు ప్రవేశ పెట్టారు దానిద్వారా ఈయొక్క పంట్నలో ఎక్కువ yield వచ్చేటటువంటి అవకాశము కలిగింది దాని ఫుల్ పేరు 145 అనేటటువంటి variety ని కొత్తగా release చేసినారు అది అంతా high breed, Deccan Mecca కంటె ఎక్కువగా yield వచ్చే పరిస్థితి ఉండా ఉన్నది, దనివల్ల రైతుకు చాలామంచి సహాయం కలుగుతుందని ఆశిస్తున్నాను అంటకంటె ముఖ్యంగా మన పుల్లారెడ్డి గారు చెప్పారు ఆంధ్రప్రదేశంలో కొన్ని అడవి ఎకరాలు ఇంత మిర్చిపంట అంటె, దీనిని పనిచేయాలనేదానికి, ప్రభుత్వము పని కార్యక్రమము కూడా మాకు చెప్పలేదు అని వారు అన్నారు గుంటూరులో దీన్నిగురించి చాలాపెద్ద కార్యక్రమము తీసుకొని అక్కడ Lam farms లో, G 1, G 2, G 3 అనే రకమువంటి stains evolve చేసినారు ఈ G 3 అనేది చాలా popular గా ఉన్నది కొన్ని అడుల ఎకరాలలో ఈ పంట పెట్టేదానికి రైతులు ముందుకు వచ్చారు దీనివల్ల రైతులకు చాలా ఆదాయంగా ఉన్నది అంతేకాదు దీనితో పాటు Disease resistants ను కొన్ని varieties ను evolve చేయాలని Lam farms లో కృషి జరుగుతున్నది ఈ కృషిని ICIR సహాయంతో కొన్ని రోజులు నడుపుతూ ఉండినారు కాని ఇప్పుడు కేంద్రప్రభుత్వం వారు ఇక్కడనే ఒక Regional Research Station for developing high breeds of Mirchi పెట్టాలనేటటువంటి అభిప్రాయం వారుకూడా చెప్పారు ఈ సంవత్సరం అది సాధ్యం అవుతుందని నేను ఆశిస్తున్నాను ఏమైనప్పటికీ, Research Department వారికి అనేకవిధాలుగా agriculturistsకు లాభము జరుగు

లుంది మనకు తెనాలిలో ఒం Research Station లో ఈసంవత్సరం ప్రారంభించబోతున్నాము అక్కడకూడా ఈ paddy లో disease resistant varieties ను ఉత్పత్తి చేయాలనేటటువంటి కార్యక్రమంతో ముందుకుపోతున్నాము స్టెంబోరర్ వగైరా diseases రాకుండాచేసేదానికి అక్కడ research జరుగబోతుంది ఈ కృషివలన మన ఉత్పత్తి అధిం అయ్యేదేకాకుండా రైతుకు కూడా ఎక్కువ లాభసాటిగా ఉండేవిధంగా చేసేదానికి వీలవుతుందని చెప్పుతూ ఈ అవకాశం ఇచ్చినందుకు తమకు నా నమస్కారాలు అర్పిస్తూ సెలవు తీసుకొంటున్నాను

శ్రీ వి శ్రీకృష్ణ అధ్యక్షా ఈ Tobacco Corporation లో foriegn buyers గాని, లేకపోతే indigenous manufacturers గాని, వాళ్ళయొక్క requirementsకు cropping pattern ఉండాలని, దానికోసం గవర్నమెంటు ఏదైనా long term agreements చేసో, లేకపోతే market study చేసో, అక్కడ peasantry కి, రైతుకు కావలసినటువంటి requirements ఏమిటి, ఎంత cropping area ఉండవచ్చు, ఎక్కడెక్కడ వేయవచ్చు అనేది peasantry కి తెలియజేయకపోతే, market లో ఉండేటటువంటి fluctuations తో వాళ్ళు react అయిపోతూ ఉంటారు, previous reason బట్టి ఆ రూపములో ఉండాలనేది అంగీకరిస్తాయి గాని అది గవర్నమెంటు initiative తో తప్పితే రైతులకు వదలిపెట్టితే కష్టం అది గమనించాలని, అది ఆలోచించాలని కోరుతున్నాను

శ్రీ ఎ సర్వేశ్వరరావు అధ్యక్షా, అప్పుల విషయంలో డబ్బు పంచుతున్నారనుకోండి కాని అవి రైతులకు వెళ్లడం లేదు ధారాళంగా ఇవ్వడం లేదు మన మాజీ ముఖ్యమంత్రిగారికి ఆరునెలలు పట్టింది అందుచేత అది ఇచ్చేటప్పుడు ధారాళంగా ఇచ్చి, దుర్వినియోగం చేస్తే కఠినంగా శిక్షించవలసిందని చెప్పాను ఆ విషయం వారు వదలిపెట్టేశారు, తరువాత గూడెంలోను, పశ్చిమ గోదావరి, ఇతర ప్రదేశాలలోను ఈ ఎరువులు, రేకులు రాత్రిపూట విచ్చలవిడిగా పోతున్నాయి దానిమీద అదుపు ఉండాలని అన్నాను ఆ విషయం వదలివేశారు మూడవది, fair price shops పెట్టారు అందులో adultsకు మూడు కిలోలు ఇస్తున్నారు, చిన్నవాళ్ళకు 1 1/2 కిలోలు ఇస్తున్నారు ఆది మొత్తంమీద ఆరు రోజులకే సరిపోతుంది మిగతా రోజులకు బయట కొనుక్కోవలసి యుంటుంది అందుచేత అదనంగా ఏమైనా ఏర్పాటు చేస్తారా లేకపోతే ఆంధ్రప్రదేశ్ మొత్తం

మీద ఒక Policy పెట్టుకొని పెద్దవాళ్ళకు 3 కిలోలు, చిన్నవాళ్ళకు 1 1/2 కిలోలు అని Sugar Ration Cards ప్రకారం ఇవ్వవలసిందని ఏదైనా ఆదేశాలు పంపించారా అదికూడా చెప్పాలని కోరుతున్నాను

(శ్రీ ఎస్ వేమయ్య అధ్యక్షా, రాష్ట్రంలో వ్యవసాయ కార్మికులకు కనీస వేతనాలు నిర్ణయించడం జరిగింది కాని ఆ వేతనాలు సరిగా లేవని, అవి మార్చాలని పదేపదే విజ్ఞప్తులు మంత్రిగారికి అందజేస్తున్నాము అంతేకాదు, కనీసం ఆ fix చేసినటువంటి వేతనాలు కూడా implement చేసేదానికి ఏలాంటి సిబ్బంది గాని చర్యలు తీసుకోవడం గాని ఎమీ లేదు దాన్ని గురించి చెప్పుతారా ?

(శ్రీ సి బాలిరెడ్డి రైతుకు ముఖ్యంగా ఆదాయం రావాలంటే commercial crops ఉండాలి ఈ commercial cropsను ఎక్కడైనా market కావాలి అందులో మనకు ముఖ్యంగా విదేశద్రవ్యం కావాలంటే, విదేశాలలో market చూడాలి, దానికేదైనా ప్రయత్నించి ప్రోత్సాహం పరుస్తారా ?

(శ్రీ జె మల్లారెడ్డి ఇప్పుడు యీ కోళ్ళను పెద్ద industries గా, nutritious industries గా పెంపొందించేదాని కొరకు మనము ప్రయత్నించాలని మనవిచేశాను అందుకుగాను, రాష్ట్రం అంతటా అనేక కోళ్ళు చస్తూ ఉంటాయి ఇప్పుడు diseasesను control చేయడానికి మనరాష్ట్రాన్ని circleగా విభజించి ఒక్కొక్క circleకు ఒక్క Compounder ను పెట్టి ఈ కార్యక్రమం కొనసాగితే, బాగుంటుందని మనవిచేశాను దానికి సమాధానము చెప్పలేదు ఇప్పుడు మనుష్యుల విషయంలోనే చావడం ఎంతో, బ్రతకడం ఎంతో తెలియని పరిస్థితి ఉంటె, మరి కోళ్ళ విషయం వారికి ఎట్లా తెలిసిందో అర్థం కావడం లేదు

(శ్రీ వాసిలాల గోపాలకృష్ణయ్య : ఈ పాల సరఫరా విషయంలో city లో ఏదో ఏర్పాటుచేస్తామని అంటున్నారు మాకు supply చేసే పాలలో పాలు, నీళ్ళు సమాఖంగా కలిపి supply చేస్తున్నారు అందువల్ల నీళ్లు తగ్గే విషయంగా, పాలుతగ్గే విషయంగాని ఏదైన ఆలోచిస్తారా అని అడుగుతున్నాను అది బహుశా health కొరకు ఆవిధంగా ఇస్తున్నారేమో నాకు తెలియదు ఆ పాలు కాచినప్పుడు నీళ్లు అంతా evaporate అయి పాలు మాత్రం మిగులుతుంది. దాని విషయం కాస్తా ఆలోచించవలెనని కోరుతున్నాను రెండివది,

tobacco విషయంలో, ఇప్పుడు Department వాళ్లు ఇది వేయవద్దుఅని చెప్పారని అన్నారు వాళ్ళు వేయవద్దని చెప్పలేదు వాళ్ళు చెప్పింది ఏమిటంటే, foriegn exchange బాగా వస్తుంది, వర్జీనియా వేస్తే దాంట్లో ఇండియా ప్రధానమైన భాగమని గట్టిగా చెప్పారు అయితే ఇప్పుడు వచ్చినటువంటి నష్టం, వాళ్ళు అనేది ఏమిటంటే, standard పోయింది, crop చిన్నరకం వచ్చిందని అన్నారు ఈవేళ I L T D గాని, ఇతరులు గాని No 1 కొనడం లేదు, No 2 కొనడం లేదు, No 1 కోసం attempt చేస్తే, వాళ్లు అవి మేము పుచ్చుకోము, fourth దో, fifth దో, ఏదో last grade మాత్రం మేము కొంటాము అని అంటారు అందువల్ల, ఈ grade ఎక్కువై నందున నష్టంవచ్చింది ప్రభుత్వము ఈపదు ఏర్పాటుచేసిన వాటిలో, State Marketing Board కూడా శ్రద్ధ తీసుకోవడం లేదు అందువల్ల ప్రభుత్వము foriegn market కు దీనిమీద ఆధారపడితే సరిపోతుందని నేను అనుకోవడం లేదు I L T D ఇది వరకు పరాయిదేశాలకు వాళ్ళు లాభాలు తీసుకుపోవడానికి వీలులేకుండా restriction ఉండేది, foreign exchange వాటిలో రెండు సంవత్సరాలనుంచి ఏమిచేశారంటే, వాళ్లు ఎంత లాభాలు పొందినా, తీసుకొని పోవచ్చు అనేటప్పటి నుండి అక్కడ ధర తగ్గించివేసి ఇస్తున్నారు Monopoly ని వాళ్ళ చేతుల్లో పెట్టి, మన ప్రభుత్వము ఆలోచించడం జరుగుతుంది కాబట్టి monopoly ని control చేయడానికి వీలున్నదా లేకపోయినట్లయితే, మనము minimum wages పెట్టేసి, మనమేమైనా వేసి తక్కువ వాళ్ళకు ఇస్తాము. లేకపోతే minimum wages పెట్టి మనం కొనేసి, తరువాత వారికి ఇస్తామా? అందువల్ల ఒకటే saving clause ఉన్నది State Marketing ఒకటే చేయాల్సినది దానిమీద Pressure ఇచ్చి చేయకపోతే ఇంతవరకు డిస్ట్రిక్టులో 1/3 కూడా అమ్ముడు కాలేదు, రేపు కాస్త రెన్సు పెడుతున్నారు మమ్ములను రమ్మన్నారు వెళ్ళడానికి వీలులేకపోయింది– సెంట్రల్ గవర్నమెంటు వెంటనే వారుకాని ఇతరదేశాలకు అమ్మే ఏర్పాటు చేస్తారా, లేదా? కృష్ణాగారు చెప్పినట్లు future forecastలో ఏఏ కంపెనీలు ఎవరెవరు కొంటారో చూడకపోతే చాలా ప్రమాదం ఉన్నది ఎక్కువ వేశారని, ఎక్కువ వేసినందువల్ల రైతాంగం దెబ్బతింటుందని అంటున్నారు అందువల్ల దానినిగురించి ఆలోచించమని చెబుతున్నాను

(శ్రీ) మహమ్మద్ ఘౌసీల్ అడవులలోనుంచి దొంగతనంగా కలపను లారీలమీదగాని, ఎడ్లబండ్లమీదగాని తెస్తుంటే జప్తుచేసి వేలంవేసి N D F కు

జమకట్టమని G O జారీ చేశారు లాకీ అయితే అభ్యంతరంలేదు గాని బండి ఎడ్లను ఇప్పుచేసి వేలంవేయుట న్యాయంకాదు ఆ G O లో రు 50/- లను పైగా ఖరీదుచేసే కలప అయితేనేమని ఉన్నది బండిమీదతెచ్చే కలప రు 50/-లు ఖరీదు చేయదు గాని ఉద్యోగులు చెప్పేదేమంటే— ఇప్పుడు తీసుకొంటున్న కలప ఖరీదు 50, 60, సంవత్సరముల తరువాత రు 200లు చేస్తుంది అందువల్ల ఆనాటి ఖరీదు చొప్పున ఇప్పుడు, రూ లు క్రింద తీసుకొనుటకు అవకాశం ఉన్నది అని వత్తిడి చేస్తున్నారు కనీసం యీ బండిఎడ్లకు వర్తించకుండ ఆ G O ను సవరించాలని కోరుతున్నాను

శ్రీ యస్ అప్పలనాయుడు మంత్రిగారు ప్రొక్యూర్‌మెంట్ ధాన్యం గురించి సెంట్రల్ గవర్నమెంటు ధర పెంచించడానికి సిద్ధముగా ఉన్నదన్నారు ఆ ధర 1963-64 సంవత్సరంలో ధాన్యానికా ? లేక రాబోయే సంవత్సరం తాలూకు ధాన్యానికా ?

శ్రీ పి రాజగోపాలనాయుడు చిత్తూరు జిల్లాలో weeds—ఎక్కువగా పల్లేరుకాయవల్ల dry farming నష్టమవుతోంది పంట ఎగ్గడానికి ఈ weeds ఒక పెద్ద కారణం ఇవి విపరీతంగా ఉన్నచోట్ల ఆ varieties తెప్పించి research stations లో పరిశోధించి భూమిమీది వాటిని నాశనం చేయడానికి ప్రయత్నిస్తారా ?

శ్రీ పి గున్నయ్య తెలంగాణాలో రైతులు పండించే ప్రతిదినుసుకు మార్కెటురేటు వేలంపాట జరుగుతుంది, అందువల్ల రైతులకు ఎక్కువ ధర వస్తోంది ఆ వేలంవేసేపద్ధతి ఆంధ్రప్రాంతంలోకూడ ప్రవేశపెట్టి రైతులుపండించే పంటకు మంచిధర వచ్చేట్లు యీ చట్టం తొందరలో తేవడానికి ప్రభుత్వం ఆలోచిస్తుందా ?

శ్రీ పెద్దయ్య అందిమళ్ళపల్లి ఫారమ్‌లో గత సంవత్సరం అక్కడ ఉన్న సిబ్బంది తగాదాలు పెట్టుకొని అదాలతులో కేసులు పెట్టుకొనుట జరిగింది వ్యవసాయశాఖ డైరెక్టరుకూడ ఎంక్వైరీ చేశారు ఇంతవరకు పరిష్కారం కాలేదు కేసు అదాలతులో నడుస్తోంది అందువల్ల అక్కడవున్న 200 ఎకరాల వ్యవసాయ క్షేత్రానికి పోయినసంవత్సరం చాలనష్టం వచ్చింది ఆ సూపరింటెండెంట్‌ను అదిలాబాదు జిల్లాకు వేశారు మిగతా వారంతా అక్కడే ఉన్నారు

అదిలాబాదు నుంచివచ్చి దేవరకొండ కోర్టులో కేసు చూసుకోవలసివస్తోంది దీనిని ప్రభుత్వదృష్టిలో తీసుకొని తగుచర్య తీసుకోవాలి

శ్రీ ఎ బలరామిరెడ్డి : టొబాకో ఇబ్బందులను గురించి చెప్పారు అగ్రికల్చర్ డిపార్టుమెంటువారు చెబుతూనే ఉన్నారు— ఆల్కలైన్ సాయిల్ పనికి రాదు, టొబాకో వేయవద్దని చెప్పినా వినకుండా వేస్తున్నారు నాకు ఆశేపం లేదు— ఒక కమిటీని వేస్తాము కొంతమంది గౌరవ సభ్యులతో ఒక కమిటీని వేసి అక్కడకు పోయి చూచి రిపోర్టు ఇవ్వండి— దానినిగురించి చర్యతీసుకోవడానికి ఏర్పాటు చేస్తాము—అని ఇంకా STC వగైరా విషయంలో ప్రయత్నం చేస్తున్నాము ఇప్పుడే అది ఈవిధంగా ఉంటుందని చెప్పడానికి వీలులేదు అది ప్రథమదశలో ఉన్నది ఎమైనా రైతులకు లాభదాయకంగా ఉండేవిధంగా ప్రయత్నం చేస్తామని మనవిచేస్తున్నాను

అడవులనుంచి తెచ్చుకునే కలపనుగురించి చెప్పారు అది చట్టం చేశాము జి ఓ కాదు గౌరవ సభ్యులు చెప్పినపరిస్థితులలో బండ్లమీద తెచ్చేవారిని ఉద్యోగస్థులు బాధిస్తే అది నా దృష్టికితెస్తే అప్పుడు చర్య తీసుకొంటాము

గున్నయ్యగారు వ్యవసాయపంటల రేట్లు, మార్కెటింగ్ విషయం చెప్పారు దానినిగురించి ఇదివరకే చెప్పాను Integrated Markets Bill సిద్ధంగా ఉన్నది సమయం దొరకగానే ఇక్కడ ప్రవేశపెట్టి regulated markets ఏర్పాటుచేయడానికి ప్రయత్నం చేస్తాము

పాలల్లో నీరుకలిపి అమ్మడంగురించి గోపాలకృష్ణయ్యగారు చెప్పారు వారికే పాలుసగం, నీరుసగం, కలిపి అమ్మితే మిగతావారి గతి ఏమవుతుందో దేవునికే తెలియాలి వారు ఆవిషయం ప్రభాకరరావుగారికి ఫోనుచేసి చెప్పవచ్చును ఇంతకుముందుకూడా complaints వచ్చాయి వెంటనే ఆయన, వైన సీలువేసి పంపే ఏర్పాట్లు చేస్తే ఆ క్రిందఉండే tap కు (Milk Container కు) సైఫన్ గొట్టంపెట్టి నీరు ఎక్కించి కూడ అమ్ముతున్నారుట! ఏమి చేసేది? Complaints వస్తే ఆ పాలు— అడుగున మిగిలిపోయినది— పరిశోధించి వారిని ఉద్యోగంనుంచి కూడ తొలగించడం జరిగింది ఏమైనా దీనికి తగిన కృషి చేస్తామని చెబుతున్నాను

మల్లారెడ్డిగారు కోళ్లవిషయం చెప్పారు Statistics బాగా ఉన్నవని అర్థంచేసుకోవాలి, ఎట్లా వచ్చిందంటే చెప్పలేను గ్రామ ప్రాంతంలో వైద్య

సహాయానికి అయిదారువందల డిస్పెన్సరీస్ ఉన్నవి Vaccinationకు ప్రయత్నం చేస్తున్నాము ఇక్కడ తయారుచేసిన వేక్సిన్, అన్ని జిల్లా కేంద్రాలలో స్టాకు ఉంచి, గ్రామప్రాంతాలకుపంపిస్తున్నాము Weekly markets ఉన్నచోట్ల బలవంతంగాకూడ కోళ్లకు injectionచేసే కార్యక్రమంఉన్నది ఇవన్నీచేస్తూనేఉన్నాము కాని ఎరువులు అప్పులవిషయం గురించి చెప్పారు— మనం ఇచ్చే అప్పు ఆలశ్యం లేకుండ, ఇబ్బంది లేకుండ రూల్సు సవరించి రైతులకు సకాలంలో అందజేయాలని ముందుకు పోతున్నాము పరిస్థితి మెరుగు అవుతోందని ఆశిస్తున్నాను

Fair Price Shops విషయంలో కలెక్టరుకు సంపూర్ణ అధికారం ఇచ్చాము మనిషికి యింత ఇవ్వాలని ఉన్నది, దుర్వినియోగం జరిగితే చెప్పండి కేంద్రప్రభుత్వం తరపున Fair Price Shops, run చేస్తున్నాము కాబట్టి ప్రజలకు ఉపయోగకరమైన మార్పులుంటే ప్రవేశపెట్టడానికి ప్రయత్నం చేస్తామని మనవిచేస్తూ సెలవు తీసుకొంటున్నాను

DEMAND NO XX—AGRICULTURE——Rs 5,37,11,900/-

Mr Speaker The question is

To reduce the allotment of Rs 5,37,11,900 for Agriculture by Rs 100/-

Purpose To urge upon the Govt , to adopt a firm imaginatively conceived agricultural policy calculated to provide the necessary incentives to the cultivators such as guaranteed prices to producer, crop and cattle insurance, easy credit against crops etc ,

To reduce the allotment of Rs 5,37,11,900 for Agriculture by Rs 100/-

Purpose for the failure of the Government in increasing Agricultural production during this plan period

To reduce the allotment of Rs 5,37,11,900 for Agriculture by Rs. 100/-

Purpose for not removing Jaggery Movement Control though the prices have fallen down considerably

To reduce the allotment of Rs 5,37,11,900 for Agriculture by Rs 100/-

Purpose for not supplying Buldozers to each taluk in the State

To reduce the allotment of Rs 5,37,11,900 for Agriculture by Rs. 100/-

Purpose For not giving subsidies for Boreing Irrigation Wells

To reduce the allotment of Rs 5,37,11,900 for Agriculture by Rs 100/-

నీటి వనరుల వ్యత్యాసమును బట్టి మాగాణి భూములకు శిస్తు విధింప నందుకు

To reduce the allotment of Rs 5,37,11,900 for Agriculture by Rs 100/-

Purpose for discussing about the failure of the Govt in not educating the farmers with the scientific methods of agriculture

To reduce the allotment of Rs 5,37,11,900 for Agriculture by Rs 100/-

Purpose for not having made proper marketing facilities to the commercial crops and fruits at Home and abroad

To reduce the allotment of Rs 5,37,11,900 for Agriculture by Rs. 100/-

తరములబట్టి పన్నుల విధింపు జరుపసంమకుగాను

To reduce the allotment of Rs 5,37,11,900 for Agriculture by Rs 100/-

పంటల భీమా పథకము అమలుపరచనందుకు

To reduce the allotment of Rs 5,37,11,900 for Agriculture by Rs 100/-

Purpose For not providing adequate funds for digging of wells in dry areas and famine striken zones of the State

The cut motions were negatived

Mr Speaker The question is

To reduce the allotment of Rs 5,37,11,900 for Agriculture by Rs 100/-

పాంపరు రావు (సి నిజామాబాద్ వర్గంలో అనేక గ్రామాలు కరువు పరిస్థితికి గురై అయిదవ్వటికి కరువు పనులు ప్రజలకు కల్పించకుండా, చెరువులు తెరవకుండా నిరంకుశంగా వ్యవహరిస్తున్న ప్రభుత్వం పై ఖరిని ఖండించుటకు)

To reduce the allotment of Rs 5,37,11,900 for Agriculture by Rs 100/-

Purpose For the failure of the Government to fix pay scale of the Farm Managers in the State

To reduce the allotment of Rs 5,37,11,900 for Agriculture by Rs 100/-

Purpose for the failure of the Govt, to take preventive measures to arrest pests in the State

To reduce the allotment of Rs 5,37,11,900 for Agriculture by Rs 100/-

Purpose To express disagreement for the failure of the Govt to fix the minimum wages to the agriculture labourers in accordance in the cost of living and the nature of the work

To reduce the allotment of Rs 5 37,11,900 for Agriculture by Rs 100/-

Purpose for the failure of the Govt, to supply pump-sets, Bull-dozers, Tractors to ryots in time

To reduce the allotment of Rs 5,37,11,900 for Agriculture by Rs 100/-

Purpose for the failure of the Govt, to supply required quantity of fertilizers to the agriculturists

To reduce the allotment of Rs 5,37,11,900 for Agriculture by Rs. 100/-

Purpose To urge on Govt. to take coffee plantation in the State, as there is suitable soil in the State for the same

To reduce the allotment of Rs 5,37,11,900 for Agriculture by Rs 100/-

Purpose To urge on Govt, to introduce Crop Insurance Scheme in the State

To reduce the allotment of Rs 5,37,11,900 for Agriculture by Rs 100/-

వ్యవసాయ కార్మికులకు న్యాయమైన వేతనములు నిర్ణయించక, కనీసము నిర్ణయించిన వేతనములు అమలుపర్చుటకు యేలాంటి సిబ్బందిని, నియమించక పనిలేని తరుణములో జీవనోపాధిచూపక ప్రమాదమువల్ల చనిపోయే వారి కుటుంబమునకు, నష్టపరిహారమిచ్చు వసతి యేర్పాట్లు చేయకున్న యీ ప్రభుత్వ విధానమును చర్చించుటకు

To reduce the allotment of Rs 5,37,11,900 for Agriculture by Rs. 100/-

